మిర్చి కంపెనీల ఇష్టారాజ్యం

- ఎంఆర్‌పి కంటే అధిక ధరకు విత్తనాల విక్రయం
- చోద్యం చూస్తున్న ప్రభుత్వం

• లోపలి పేజీలో..

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 292 | విజయవాడ, గురువారం 25 మే 2023 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Thursday 25 May 2023 | Rs

• లోపలి పేజీలో..

కేరళలో క్షీరవిప్లవం

- దేశంలోనే అత్యంత నాణ్యమైన పాలుగా 'మిల్మా' ఘనత
- ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ చొరవతో ప్రగతిపథాన పాడి, పౌల్ట్రీ రంగాలు

పార్లమెంటు భవన్ ప్రారంభోత్సవాన్ని

బహిష్కరిస్తున్నాం

- ఇరవై ప్రతిపక్ష పార్టీల సంయుక్త ప్రకటన
- రాష్ట్రపతిని విస్మరించడం ప్రజాస్వామ్యంపై దాడే
- రాజ్యాంగ స్ఫూర్తికి భంగకరమని వ్యాఖ్య



న్యూఢిల్లీ : పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించనందుకు నిరసనగా ఈ కార్యక్రమాన్నిబహిష్కరించాలని ఇరవై ప్రతిపక్ష పార్టీలు నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు బుధవారం నాడిక్కడ అవి ఒక సంయుక్త ప్రకటన చేశాయి. బాయ్‌కాట్ చేయాలని నిర్ణయించుకున్న వాటిలో కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకె, సిపి (ఐ) ఎం, సిపిఐ, ఆర్‌ఎస్‌పి, ఆర్జెడీ, జెడి(యు), ఎన్‌సిపి, సమాజ్‌వాదీ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), జేఎంఎం, విసికె, ఆర్‌ఎల్డీ, ఎండిఎంకె, ముస్లింలీగ్, నేషనల్ కాన్ఫరెన్స్, కేరళ కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఉన్నాయి. నూతన పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి కాకుండా తానే ప్రారంభించాలని ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతిపక్షాలు ముక్తకంఠంతో నిరసించాయి. ఇది మోడీ ప్రభుత్వ నిరంకుశత్వానికి మరో ఉదాహరణ అని అవి విమర్శించాయి. రానున్న లోక్‌సభ ఎన్నికలలో రాజకీయ ప్రయోజనం పొందాలన్న సంకుచిత దృష్టి కూడా దీని వెనుక వుందని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. కరడుకట్టిన హిందూత్వ వాది వీడీ సావర్కర్ జయంతి రోజు పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడాన్ని కొన్ని పార్టీలు తప్పుపట్టాయి.

'రాష్ట్రపతిని పూర్తిగా విస్మరించి, తానే పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని మోడీ నిర్ణయించడం ద్వారా మన ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే కాదు, దానిపై దాడి చేయడమేనని' ఆ ప్రకటన పేర్కొంది. రాష్ట్రపతి పదవిని కించపరచడానికే ఇలాంటి అమర్యాదకరమైన చర్యకు పాల్పడుతున్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి కూడా ఇది భంగకరం. రాష్ట్రపతి పదవిని తొలిసారిగా మహిళా ఆదివాసీ నేత చేపట్టారు. ఆ పదవిని గౌరవించాల్సిన తీరు ఇదేనా? అప్రజాస్వామిక చర్యలు ప్రధానికి కొత్త కావు. ఆయన పార్లమెంటును ఏనాడూ ఖాతరు చేసింది లేదు. ప్రతిపక్ష సభ్యులను అనర్హులను చేశారు. సభ నుండి సస్పెండ్ చేశారు. వారు ప్రజా సమస్యలను లేవనెత్తితే మౌనం వహించారు. ప్రజాస్వామ్య ఆత్మను పార్లమెంట్ నుండి గెంటివేస్తే కొత్త భవనంలో ఏమి విలువ ఉంటుంది? అని ప్రతిపక్షాలు ఆ ప్రకటనలో ధ్వజమెత్తాయి. ప్రతిపక్షాల నిర్ణయంపై బిజెపి నేతలు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అందరినీ ఆహ్వానించామని, రావడం రాకపోవడం వారి విజ్ఞతకే వదిలేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రతిపక్షాలు తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ కోరారు. 2020 డిసెంబరులో నూతన పార్లమెంటు భవన్ శంకుస్థాపనకు కూడా రాష్ట్రపతిని ఆహ్వానించలేదు. అప్పుడు దీనికి నిరసనగా ప్రతిపక్షాలు ఆ కార్యక్రమాన్ని బహిష్కరించాయి. అయినా, ప్రభుత్వ ధోరణిలో ఎలాంటి మార్పు లేదు. పార్లమెంటుకు కస్టోడియన్ లోక్‌సభ స్పీకర్ అని, ఆయన ప్రధానిని ఆహ్వానించారు గనుక ఆయన వస్తున్నారని

మిగతా 2లో

పేదరికంతో చదువు ఆగరాదు

3వ విడత 'విద్యా దీవెన'లో సిఎం జగన్ • 9.95 లక్షల మందికి రూ.703 కోట్ల జమ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పేదరికం కారణంగా చదువు ఎంత మాత్రమూ ఆగరాదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా వివిధ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో 3వ విడత జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. 9.95 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.703 కోట్ల నిధులను బటన్ నొక్కి నగదును వారి తల్లుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. తొలుత ఆయన వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం నాలుగేళ్లలో రూ.14,912 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచిన రూ.1,778 కోట్లను కూడా తామే చెల్లించామన్నారు. మన రాష్ట్రంలో మొదలైన చదువుల విప్లవం రానున్న రోజుల్లో దేశానికి దశ, దిశ చూపనుందని పేర్కొన్నారు. సమాజంలో వివక్ష, పేదరికం పోవాలంటే చదువు వల్లే సాధ్యమన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, నిరుపేదలు సామాజికంగా ఎదిగి ఆర్థికంగా బలపడాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నామని తెలిపారు. దీంతో, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య 30 లక్షల నుంచి 40 లక్షలకు పెరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుంచి ఒక సత్య నాదెళ్ల రావాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికీ తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. చదువుపై చేస్తున్న ఖర్చుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మునిగిపోతోందంటూ కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తాను మాత్రం విద్యార్థుల చదువుల కోసం చేస్తోన్న ఖర్చును హ్యూమన్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావిస్తున్నానని, ఇదే భవిష్యత్తులో రాష్ట్రానికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాలో 'విద్యా దీవెన' కింద నగదును జమచేస్తున్న ముఖ్యమంత్రి జగన్

తోడేళ్లన్నీ ఏకమవుతున్నాయి

ఒక్క జగన్‌ను ఎదుర్కొనేందుకు తోడేళ్లన్నీ ఏకమవుతున్నాయన్నాయని, మరోసారి రాష్ట్రంలో పెత్తందారీ ప్రభుత్వం తేవాలని తహతహలాడుతున్నాయని ముఖ్యమంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకొచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు విద్యారంగంపై రూ.59,331.22 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

పేదల ఖాతాల్లోకి డబ్బు వెళ్తుంటే ఓర్చుకోలేక కుట్రలు చేస్తున్నారని, చంద్రబాబు అండ్ కో, దుష్టచతుష్టయం, గజదొంగల ముఠా కుట్రలకు ఎల్లో మీడియా ఆజ్యం పోస్తోందని విమర్శించారు. తొలుత ఆయన హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకూ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తానేటి వనిత, బొత్స సత్యనారాయణ, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపిలు పిల్లి సుభాష్ చంద్రబోస్, మార్గాని భరత్‌రామ్, ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా,కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

నేడు 3 జిల్లాల్లో వడగాడ్పులు

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా గురువారం 3 జిల్లాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు బిఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వేడిగాలులు వీస్తాయన్నారు. ముఖ్యంగా ఎన్‌టిఆర్ జిల్లాలోని చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట, కంచికచర్ల, నందిగామ, పెనుగంచిప్రోలు మండలాలు, గుంటూరు జిల్లా గుంటూరు, దుగ్గిరాల, మంగళగిరి, మేడికొండూరు, పెదకాకాని, తాడేపల్లి, తాడికొండ, తుళ్లూరు, పల్నాడు జిల్లా అమరావతి, అచ్చంపేట, పెదకూరపాడు మండలాల్లో వేడిగాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మిగిలినచోట్ల ఎండ ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ప్రయాణాలు చేసేవారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. బుధవారం వైఎస్‌ఆర్ జిల్లాలో మూడు మండలాలు, అనకాపల్లి, నంద్యాల, ఎన్‌టిఆర్, పల్నాడు, శ్రీకాకుళం జిల్లాల్లో ఒక్కొక్క మండలంలో వడగాడ్పులు వీచాయి.

శ్రీకాకుళం జిల్లా కొత్తూరులో 44.8 డిగ్రీలు, పల్నాడు జిల్లా మాచర్లలో 44.7, ప్రకాశం జిల్లా మర్రిపూడిలో 44.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

పసిడికి పండగొచ్చింది

- రూ.2 వేలు నోట్లతో కొనుగోలు!

లోపలి పేజీలో..

'వాస్తవాలు' చర్చించాలి

- ఆస్ట్రేలియా గ్రీన్స్ సెనెటర్ జాన్
- పార్లమెంటులో మోడీ డాక్యుమెంటరీ ప్రదర్శన

జోర్డాన్ స్టీల్ జాన్

సిడ్నీ : మానవ హక్కుల విషయంలో వాస్తవాలపై చర్చ అవసరమని ఆస్ట్రేలియా గ్రీన్స్ సెనెటర్ జోర్డాన్ స్టీల్ జాన్ అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో జరిగిన చర్చల్లో ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ దీనిని ప్రస్తావించక పోవడం శోచనీయమని అన్నారు. వాస్తవానికి ఆస్ట్రేలియాలోనూ మానవ హక్కుల పరిరక్షణలో అల్బనీస్ కూడా ఘోరంగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. వీరిద్దరి వ్యవహారాన్ని చూస్తుంటే తనకు 'నిజమైన ఆగ్రహం' ఏమిటో తెలుస్తోందన్నారు. గుజరాత్‌లో గోద్రా అనంతర నరమేధంలో వేలాది మంది ముస్లింల ఊచకోత కోయబడ్డారు. ఈ మారణహోమంలో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ పాత్రను బయటపెడుతూ బిబిసి ఒక డాక్యుమెంటరీ రూపొందించిన సంగతి విదితమే. ఈ డాక్యుమెంటరినీ భారత ప్రభుత్వం నిషేధించింది. అయితే ఇప్పటికే భారత్ సహా పలు ప్రాంతాల్లో మానవ హక్కుల కార్యకర్తలు, మేధావులు ఈ నిషేధాన్ని తప్పుబట్టాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాలో ప్రధాని మోడీ పర్యటనను నిరసిస్తూ ఆస్ట్రేలియన్ ఎంపీలు, వివిధ మానవ హక్కుల సంఘాలు ఆస్ట్రేలియా పార్లమెంటులో బిబిసి డాక్యుమెంటరీని ప్రదర్శించాయి.

వాణిజ్యం, పెట్టుబడులు, వలసల విషయంపై చర్చలు జరిపేందుకు ప్రధాని మోడీ ఆస్ట్రేలియాలో మూడు రోజుల పాటు పర్యటించారు. మంగళవారం నాడు సిడ్నీలో 20 వేల మంది స్థానిక ప్రజానీకంతో మోడీ కోసం అల్బనీస్ అట్టహాసంగా ఒక సభను ఏర్పాటు చేశారు. బుధవారం సిడ్నీలోని ఒపెరా హౌస్ వద్ద భారత పతాకాన్ని ప్రదర్శించి ఇరువురు నేతలు ఫొటోలకు ఫోజులు ఇచ్చారు. అదే సమయంలో పార్లమెంటు హౌస్‌లో మోడీ ప్రభుత్వం నిషేధించిన బిబిసి డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ చిత్రాన్ని 50 మంది ప్రముఖులు వీక్షించారు. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ తదితర భాగస్వామ్యంలో నిర్వహించిన ఈ చిత్ర ప్రదర్శన సందర్భంగా అక్కడకు విచ్చేసిన వారంతా మానవ హక్కుల కోసం నినదించారు. భారత్‌లో మానవ హక్కుల ఉల్లంఘనల పట్ల, పత్రికా స్వేచ్ఛ హరించివేస్తున్నతీరుపట్ల మోడీతో చర్చల సందర్భంగా అల్బనీస్ నిలదీయాల్సిందని వారు అభిప్రాయపడ్డారు.. మానవ హక్కుల విషయంలో పశ్చిమ దేశాలు ఎల్లప్పుడూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తూనేవుంటాయని సెనెటర్ స్టీల్ జాన్ విమర్శించారు. జాన్ ఇంగ్లండ్‌లో జన్మించారు. తాను జన్మించిన ఇంగ్లండ్ భారత్‌లో వ్యవస్థీకృత దోపిడికి పాల్పడిందని, అలాగే ఆస్ట్రేలియాలో ఆదివాసీలపైన దాడులు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. మోడీపై బిబిసి డాక్యుమెంటరీ వీక్షణకు 50 మంది మాత్రమే హాజరయ్యారన్న అసంతృప్తి తనకు లేదని, అంతకుమించి ఈ విషయంలో మోడీతో చర్చలేకుండా విఫలమైన అల్బనీస్ వైఖరిపైనే తనకు నిజమైన ఆగ్రహం ఉందని జాన్ పేర్కొన్నారు. భారత్‌తో సత్సంబంధాల బలోపేతానికి తామెంతో గౌరవమిస్తామని, అయితే భారత్‌లో మానవ హక్కుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. అయితే ఆస్ట్రేలియాలోనూ

మిగతా 2లో

గన్నవరం నుంచి

హజ్ యాత్రకు ప్రత్యేక విమానాలు

- డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జూన్ 7 నుంచి 19 వరకు విజయవాడ నుంచి హజ్‌యాత్రకు వెళ్లేవారి కోసం ఏర్పాట్లు చేసినట్లు డిప్యూటీ సిఎం అంజాద్ బాషా తెలిపారు. ఈ ఏడాది గన్నవరం ఎయిర్‌పోర్టులో ఏర్పాటుచేసిన ఎంబార్కేషన్ పాయింట్ నుంచి 1,813 మంది యాత్రికులను నేరుగా హజ్‌యాత్రకు పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ యాత్రలో భాగంగా ప్రతిరోజూ 155 మంది హజ్‌యాత్రకు వెళ్లేలా ఏర్పాట్లు చేశామన్నారు. వివిధ ఎయిర్‌లైన్స్ రాష్ట్రం నుంచి యాత్రికులను హజ్‌కు తీసుకెళ్లి మరలా తిరిగి హజ్‌నుంచి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఇప్పటికే టెండర్లు పిలిచామన్నారు. గుంటూరు జిల్లా నంబూరు మదరసాలో వసతి కల్పన, ఎసి బస్సుల ద్వారా గన్నవరం ఎయిర్‌పోర్టుకు యాత్రికులను చేర్చే సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

తుళ్లూరు రైతు దీక్షా శిబిరం వద్ద జై భీమ్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్‌ను అరెస్ట్ చేసి వాహనం ఎక్కిస్తున్న పోలీసులు

మహిళను ఈడ్చుకెళ్తున్న పోలీసులు

తుళ్లూరు దీక్షా శిబిరం వద్ద

ఉద్రిక్తత

భారీగా మోహరించిన పోలీసులు, అరెస్టులు

ప్రజాశక్తి- తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రాజధానిలో అరెస్టులకు, నిర్బంధానికి పోలీసులు బుధవారం పాల్పడ్డారు. 144 సెక్షన్, పోలీస్ యాక్టు 30 అమలులో ఉన్నాయంటూ నిరసనకారులపై ఉక్కు పాదం మోపారు. ఆర్5 జోన్‌కు వ్యతిరేకంగా బుధవారం తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో 48 గంటల దీక్షకు జై భీమ్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ పిలుపివ్వడం, మరోవైపు వైసిపి నేతలు పేదలకు సెంటు స్థలం పంపిణీకి మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహిస్తామని ప్రకటించడంతో ఎలాంటి నిరసనలకూ అనుమతి లేదని, నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే అరెస్టులు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఉదయం ఏడు గంటలకే భారీ సంఖ్యలో తుళ్లూరు

మిగతా 2లో

అదానీ స్టాక్స్‌ల్లో రూ.45 వేల కోట్ల ఎల్‌ఐసి వాటాలు

ముంబయి : అదానీ గ్రూపు కంపెనీల స్టాక్స్‌ల్లో ఎల్‌ఐసి వాటాల విలువ రూ.45,000 కోట్లకు పైగా చేరింది. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు అదానీ గ్రూపులోని ఎల్‌ఐసి మార్కెట్ విలువ రూ.6,200 కోట్లు పెరగడంతో.. మొత్తం పెట్టుబడుల విలువ రూ.45,481 కోట్లుగా నమోదైంది. ఈ విలువను 2023 మార్చి ముగింపు నాటి నుంచి మంగళవారం వరకు లెక్కించారు. అదానీ గ్రూపు అవకతవకలకు పాల్పడుతోందని ఈ ఏడాది జనవరిలో హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్ట్‌లో ఆ కంపెనీల షేర్లు భారీగా పడిపోయాయి. ఆ క్రమంలోనే ఎల్‌ఐసి కూడా భారీగా నష్టపోయింది. అయినప్పటికీ అదానీ గ్రూపులో పెట్టుబడులు కొనసాగించడం గమనార్హం. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ స్టాక్స్‌లో ఎల్‌ఐసికి రూ.14.145 కోట్లు విలువ చేసే 9.12 శాతం వాటా ఉంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో రూ.12,017 కోట్లు విలువ చేసే 4.25 శాతం వాటాలు, అదానీ టోటల్ గ్యాస్‌లో రూ.10,500 కోట్లు విలువ చేసే పెట్టుబడులను కలిగి ఉంది. అదానీ ట్రాన్స్‌మిషన్, అంబుజా సిమెంట్, అదానీ గ్రీన్ ఎనర్జీ స్టాక్స్‌ల్లోనూ ఎల్‌ఐసి పెట్టుబడులు భారీగానే ఉన్నాయి.

బిష్ణోపూర్‌లోని ఓ కాలనీలో తగలబడుతున్న ఇళ్లు

మణిపూర్‌లో ఆగని హింస

- బిష్ణోపూర్ జిల్లాలో ఒకరి మృతి
- మరో ఇద్దరికి గాయాలు

ఇంఫాల్ : మణిపూర్‌లో హింసాకాండ కొనసాగుతూనే ఉంది. బుధవారం బిష్ణోపూర్ జిల్లాలో చెలరేగిన ఘర్షణల్లో ఒకరు చనిపోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దుండగులు మూడు ఇళ్లను తగుల పెట్టారు. మొయిరాంగ్‌లో సమీపంలోని పలు గ్రామాలపై సాయుధ యువకులు బుధవారం తెల్లవారు జామున దాడులకు తెగబడ్డారు. ఒక సామాజిక తరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకుని తుపాకీలతో కాల్పులు జరిపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కాల్పుల్లో గాయపడిన ఇద్దరిని ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలోనే ఒకరు మరణించారు. మంగళవారం ఇదే జిల్లాలోని ఫౌబక్చావో వద్ద నాలుగు ఇళ్లను దగ్ధం చేయగా..ఆ ఘటనకు ప్రతీకారంగానే బుధవారం దాడులు జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 3 నుంచి మణిపూర్‌లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. బిజెపి ప్రభుత్వం వైఫల్యంతోనే ఈ హింసాత్మక ఘర్షణలు కొనసాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తన ఆధీనంలోనే హోం శాఖను ఉంచుకున్నా.. సామాజిక తరగతుల మధ్య ఘర్షణలను నివారించి శాంతిభద్రతను పునరుద్ధరించడంలో ఘోరంగా విఫలమయ్యారు. కొన్ని ప్రాంతాల్లో బిజెపి నాయకులే హింసాకాండను ప్రేరేపిస్తుండటంతో ముఖ్యమంత్రి చేవలేనివాడిగా మిన్నకుండిపోతున్నారు. బుధవారం నాటి ఘర్షణల నేపథ్యంలో బిష్ణుపూర్, ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ జిల్లాల్లో కర్ఫ్యూ ఆంక్షలను పునరుద్ధరించారు.

పునరావాసం పూర్తయ్యేదెన్నడు?

• జాప్యమైతే మళ్లీ వర్షాల సమస్యలు • పేరుకుపోతున్న బకాయిలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పోలవరం ప్రాజెక్టులో పునరావాసం పనులకు సమస్యలు తొలగిపోవడం లేదు. నిధుల లేమితో పునరావాస కాలనీల పనులు అరకొరగానే జరుగుతున్నాయి. ఇప్పటికే చేసిన వాటికి నిధులు రాకపోవడంతో మిగిలిన పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. రూ.160 కోట్ల వరకు కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. వీటిని వెంటనే ఇవ్వకపోతే మిగిలిన పనులు చేయడం సాధ్యం కాదని కాంట్రాక్టర్ల తరపున రాష్ట్ర బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తేల్చిచెబుతోంది.నిధులు విడుదల చేయాలని పలు దఫాలు కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి, ఆర్థికశాఖకు లేఖలు రాసినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. తమకు మొత్తం రూ.160 కోట్లు బకాయిలు ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని వారు పదేపదే కోరారు. 78 పునరావాస కాలనీలకు సంబంధించిన బిల్లులు ఇంకా ఆర్థికశాఖ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కాలనీల్లో మొత్తం పనులు పూర్తయితే తప్ప నిర్వాసితులకు ఇళ్లు అప్పగించే అవకాశాలు కూడా లేవని అధికారులు అంగీకరిస్తున్నారు.

నిర్వాసితుల కాలనీ(ఫైల్)

పాత ధరలకే ఎలా...

ఇప్పటివరకు జరిగిన పనులను 2015-16, 2016-17 షెడ్యూల్ ఆఫ్ రేట్స్ (ఎస్ఒఆర్) మేరకే చేస్తున్నామని, ప్రస్తుతం 2022-23 ఎస్ఒఆర్ అమలులో ఉన్నప్పటికీ, తమకు ఆ రేట్లు వర్తించడం లేదని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. దీనివల్ల నిర్మాణ వ్యయం కూడా పెరిగిపోతున్నట్లు చెబుతున్నారు. జాతీయ హోదా కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కాంట్రాక్టర్లు చురుగ్గా పాల్గొంటున్నప్పటికీ, ప్రభుత్వం తరపున నిధుల విడుదల లేకపోవడంతో కాంట్రాక్టర్లు నిరుత్సాహపడుతున్నారు. తక్షణమే నిధులు విడుదల కాకపోతే పనుల్లో జాప్యం పెరుగుతుందని, వర్షాలు ప్రారంభమైతే పనులు నిలిచిపోయే పరిస్థితి కూడా ఉంటుందని కాంట్రాక్టర్లు చెబుతున్నారు.

పరవాడ ఫార్మా కంపెనీలలో ఐటి తనిఖీలు

ప్రజాశక్తి -పరవాడ, అనకాపల్లి జిల్లా

అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలోని పలు కంపెనీలలో బుధవారం ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. కొన్ని ఫార్మా కంపెనీలపై వచ్చిన ఫిర్యాదులపై ఆ కంపెనీలతో పాటు డైరెక్టర్ల ఇళ్లలో తనిఖీలు చేశారు. డి3 ప్రయిమ్ ప్రయివేటు లిమిటెడ్, శోధన లేబొరేటరీస్ ప్రయివేట్ లిమిటెడ్ యూనిట్ -2, హాయగ్రో కెమికల్స్ ఫార్మా టెక్ ప్రయివేట్ లిమిటెడ్ యూనిట్ -3, విజయశ్రీ ఆర్గానిక్ ప్రయివేట్ లిమిటెడ్ తదితర కంపెనీలో సోదాలు జరుగుతున్నాయి.

మహానాడుకు భద్రత కల్పించండి

- డిజిపికి అచ్చెన్న లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజమండ్రిలో ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న టిడిపి మహానాడుకు భద్రతా ఏర్పాట్లు కల్పించాలని డిజిపికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు లేఖ రాశారు. రాజమండ్రిలోని కడియం మండలం, వేమగిరి గ్రామంలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగినంత పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. సాధారణ ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రవాణా ఏర్పాట్లు కోసం ఆర్‌సిటిసి ఎమ్‌డికి కూడా మరో లేఖ రాశారు. మహానాడుకు ప్రజలు విచ్చేసేందుకు అద్దె బస్సులు ఏర్పాటు చేసేలా ఆర్‌టిసి డిపో మేనేజర్లకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఉచిత విద్యకు 14,192 మంది ఎంపిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద 14,192 మంది ఎంపికయ్యారని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఆర్‌టిఇ చట్టం కింద 25 శాతం ఈ అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి విడతలో అడ్మిషన్ కేటాయించబడని పిల్లలు, రెండో విడతలో దరఖాస్తు చేసుకున్న పిల్లలను లాటరీ ద్వారా ఎంపిక చేశామన్నారు. ఈ విద్యార్థుల జాబితా వివరాలు, వారికి కేటాయించిన పాఠశాలల వివరాలను అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష, ఎడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్, ప్రాంతీయ సంయుక్త సంచాలకుల వారికి పంపించామని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు పాఠశాలల వివరాలు, సమాచారాన్ని సందేశాల ద్వారా పంపించామని పేర్కొన్నారు. విద్యార్థులకు కేటాయించిన పాఠశాలల్లో ఈ నెల 24 నుంచి 28లోపు చేరాలని కోరారు.

ఇన్‌స్ట్రక్టర్లను టీచింగ్ స్టాఫ్‌గా గుర్తించాలి

- ఎస్‌పిడికి ఎమ్మెల్సీ ఐవి వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమగ్ర శిక్షా అభియాన్‌లోని కెజిబివి పార్ట్‌టైమ్, ఒకేషనల్ కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లను టీచింగ్ స్టాఫ్‌గా గుర్తించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు సమగ్ర శిక్షా ఎస్‌పిడిని కోరారు. వీరికి జాబ్‌చార్టు వర్తింపజేయాలని, స్పెషల్ ఆఫీసర్, సిఆర్‌టి పార్ట్‌టైమ్ అధ్యాపులకు పెంచిన జీతం వీరికి కూడా వర్తింపజేయాలని కోరారు. సమగ్ర శిక్షా కార్యాలయంలోని ఎస్‌పిడి శ్రీనివాసరావును బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. పార్ట్‌టైమ్ నామిన్ క్లేచర్ తొలగించి కాంట్రాక్టుగా మార్చాలని, కెజిబివిలలో ఖాళీ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లో అర్హతలున్న వారికి వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. మండల వనరుల కేంద్రంలో, కెజిబివి ఖాళీలలకు తక్షణమే నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఈలోగా కెజిబివిలు, హైస్కూళ్లలో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లకు రిక్వెస్ట్, పరస్పర బదిలీలకు ఉత్తర్వులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ప్రతిపాదనలపై ఎస్‌పిడి సానుకూలంగా స్పందించారు. ఎస్‌పిడిని కలిసిన వారిలో సమగ్ర శిక్షా యూనియన్ నాయకులు బాలకాశీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

నెల్లూరు జిల్లా ఆత్మకూరు, వింజమూరు, రాచర్ల పాడు విద్యుత్ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్లలో ఇటీవల తొలగించిన 26 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌ను ఐ వెంకటేశ్వరరావు కలిసి బుధవారం విజ్ఞప్తి చేశారు. దీనిపై తగు నిర్ణయం తీసుకుంటామని విజయానంద్ వారికి హామీ ఇచ్చారు.

మిర్చి కంపెనీల ఇష్టారాజ్యం

- ఎంఆర్‌పి కంటే అధిక ధరకు విత్తనాల విక్రయం
- చోద్యం చూస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

మిర్చి విత్తన కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఎంఆర్‌పి కంటే అధిక ధరకు విత్తనాలను విక్రయిస్తున్నాయి. దీనిని అరికట్టాల్సిన ప్రభుత్వం చూస్తోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకుండానే రాష్ట్రంలో రైతులకు కష్టాలు ప్రారంభమయ్యాయి. ఖరీఫ్‌కు సన్నద్ధం అవుతున్న రైతులు నాణ్యమైన విత్తనాల కొనుగోలుకు ప్రయత్నిస్తున్నారు. గత నాలుగేళ్లుగా మిర్చి క్వింటాలు సగటు ధర రూ.15 వేల వరకు వస్తుండడంతో రైతులు ఈ పంట సాగు పట్ల ఆసక్తి చూపుతున్నారు. రాష్ట్రంలో మిర్చి విత్తనాల తయారీకి వ్యవసాయ, ఉద్యాన శాఖ ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు. కర్ణాటక, తెలంగాణ, మహరాష్ట్ర నుంచి విత్తనాలు రాష్ట్రానికి వస్తున్నాయి. వీటి తయారీకి గరిష్టంగా కిలోకు రూ.25 వేలు ఖర్చు అవుతుండగా ఎంఆర్‌పి రూ.లక్ష నుంచి లక్షా 30 వేలు వరకూ నిర్ణయిస్తున్నారు. ఎంఆర్‌పిపై ప్రభుత్వానికి నియంత్రణ లేదని అధికారులు చెబుతున్నారు. అధిక దిగుబడి ముసుగులో ఎంఆర్‌పి కంటే అధిక ధరకు అమ్ముతున్నారు. గత కొన్ని రోజులుగా పల్నాడు, గుంటూరు జిల్లాల్లోని పెదకూరపాడు, గురజాల, నర్సరావుపేట, తాడికొండ, పత్తిపాడు తదితర ప్రాంతాల్లో నాంధారి (డినోవా క్లాసిక్) కంపెనీ పది గ్రాములు ప్యాకెట్‌పై ఎంఆర్‌పి

మిర్చి విత్తనాలు

రూ.1,360 ముద్రించి ఉండగా, రూ.2 వేల వరకు విక్రయిస్తున్నారు. 2626 రకం ఎంఆర్‌పి రూ.1200 కాగా, కృతిమ కొరత సృష్టించి పది గ్రామాల ప్యాకెట్ రూ.2,200 వరకు అమ్ముతున్నారు. ఈ విత్తనాల వల్ల అధిక దిగుబడులు వస్తాయని రైతుల్లో నమ్మకం కలిగిస్తున్నారు. ఎకరాకు 20 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశపెడుతున్నారు. రాష్ట్రంలోని పది జిల్లాల్లో 2021లో 4.60 లక్షల ఎకరాల్లోనూ, 2022లో 5.55 లక్షల ఎకరాల్లోనూ మిర్చి సాగు చేశారు. ఈ ఏడాది ఆరు లక్షల ఎకరాల్లో ఈ పంట సాగవుతుందని అంచనా. గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, వైఎస్‌ఆర్ కడప జిల్లాల్లో మిర్చి సాగు అధికంగా జరుగుతుంది. ఎకరాకు సగటున 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. ఎకరాకు పెట్టుబడి రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు అవుతోంది. అయినా, ధర ఆశాజనకంగా ఉండడంతో మిర్చి సాగుపై రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ పరిస్థితిని విత్తన కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయి. అధిక దిగుబడి వస్తుందని నమ్మించి కిలో విత్తనాలను రూ.2 లక్షల వరకు విక్రయిస్తున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ శాఖ విత్తనాల సరఫరాపై దృష్టి సారించలేదు. ఆర్‌బికెల ద్వారా 20 శాతం మాత్రమే సరఫరా చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రైతులు కోరుకున్న రకాల విత్తనాలు సరఫరా చేయడం లేదు. ఇందుకు సంబంధించి ఆయా కంపెనీలతో ఇప్పటి వరకు ఎటువంటి ఒప్పందాలూ చేసుకోలేదు. దీంతో, బహిరంగ మార్కెట్లో అందుబాటులో ఉన్న పలు రకాల విత్తనాల కొనుగోలుపై రైతులు దృష్టి సారించారు. విత్తన ప్యాకెట్లపై ఉన్న ధర కన్నా 30 నుంచి 40 శాతం వరకు పెంచి విత్తన కంపెనీలు విక్రయిస్తున్నాయి.

ఆర్‌బికెల ద్వారా సరఫరా చేస్తాం

మిర్చి సాగుకు ఇంకా సమయం ఉన్నందున రైతులు తొందరపడి అధిక ధరకు మిర్చి విత్తనాలు కొనుగోలు చేయవద్దని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.మురళీ సూచించారు. రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలను అందుబాటులో ఉంచుతామన్నారు. ఆర్‌బికెల కోసం ఇప్పటికే 300 కిలోల విత్తనాలకు ఇండెంట్ పెట్టామని చెప్పారు. ఎంఆర్‌పికే ఆయా కంపెనీల విత్తనాలు ఆర్‌బికెల ద్వారా అందిస్తామని గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. అధిక ధరలపై రైతుల నుంచి తమకు ఎటువంటి ఫిర్యాదులూ రాలేదని చెప్పారు.

కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం అరకులోయ మండల కార్యదర్శి రామారావు

ఫొటోలో పడకపోతే కూలి రావడం లేదు

- వ్యకాస నాయకుల ఎదుట సమస్యలను ఏకరువు పెట్టిన ఉపాధి కార్మికులు

ప్రజాశక్తి- యంత్రాంగం

ఈ ఏడాది కొత్తగా ఫొటో విధానం తీసుకువచ్చారని, ఫొటోలో పడకపోతే ఆ రోజు కూలి రావడం లేదని ఉపాధి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో తాగేందుకు కనీసం నీళ్లు కూడా లేవని, ఏదైనా ప్రమాదం జరిగితే చికిత్స అందించేందుకు ఫస్ట్ ఎయిడ్ కిట్, మందులు లేవని ఉపాధి పనులను పరిశీలించేందుకు వచ్చిన నాయకుల ఎదుట తమ సమస్యలను కార్మికులు ఏకరువు పెట్టారు.

శ్రీకాకుళం జిల్లా గార మండలంలోని అంపోలు, ఆడవరంలో ఉపాధి పని ప్రదేశాలను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరావు సింహాచలం పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ రక్షణకు ఈనెల 25న కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాకు తరలిరావాలని కోరారు. ప్రకాశం జిల్లా మండలంలోని చిలుమూరు, అనంతవరం గ్రామాల్లో ఉపాధి చేసే పని ప్రదేశాన్ని బుధవారం వ్యకాస జిల్లా నాయకులు టి. కృష్ణమోహన్, సుబ్బారావు పరిశీలించారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలోని బస్కి, మాడగడ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులను సిపిఎం అరకులోయ మండల కార్యదర్శి కె.రామారావు పరిశీలించారు. ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని దినాలు కల్పించి రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని రామారావు డిమాండ్ చేశారు.

కేంద్రం మెడలు వంచుతానని.. జగన్ తల దించుకున్నారు

- మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖపట్నం

కేంద్రం మెడలు వంచుతానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లినప్పుడు దించిన తల ఎత్తకుండా తిరిగి వస్తున్నార ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. విశాఖ టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం, విశాఖ రైల్వే జోన్ పక్కన పెట్టి నవరత్నాలను తెరపైకి తెచ్చారని విమర్శించారు. ఉద్యోగులు సిపిఎస్ మీద ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రాలు ఇస్తున్నారని, ముఖ్యమంత్రిని కలిసే అవకాశం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన జీతం ఇవ్వాలంటూ ఉద్యోగులు అడుక్కునే పరిస్థితి దాపురించిందని విమర్శించారు.

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హడావిడిగా భోగాపురం ఎయిర్‌పోర్టు, మూలపేట పోర్టు, అదానీ డేటా సెంటర్ల ప్రారంభోత్సవాలు చేశారని, వీటన్నింటికీ టిడిపి హయాంలో శంకుస్థాపనలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖలో భూములు కబ్జా చేస్తూ, మరోపక్క ప్రభుత్వ ఆస్తులు తనఖా పెడుతున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అవినాష్ రెడ్డి అరెస్టుపై హైడ్రామా నడుస్తోందని, సిబిఐ అధికారులు జిల్లా ఎస్‌పిని బతిమిలాడుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. డిజిపి జోక్యం చేసుకుని అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, టిడిపి పార్లమెంటు కార్యదర్శి పాసర్ల ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అనంతబాబు సభ నేపథ్యంలో గిరిజన సంఘం నేతల అరెస్టు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి, అల్లూరి సీతారామరాజు జిల్లా

కారు డ్రైవర్, దళిత యువకుడైన సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ (అనంతబాబు) బుధవారం రంపచోడవరంలో నిర్వహించిన బహిరంగ సభ నేపథ్యంలో గిరిజన నేతలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబును రాజవొమ్మంగి మండలంలోని వారి గ్రామాలకు బుధవారం తెల్లవారుజామున పోలీసులు వెళ్లి వారిని అరెస్ట్ చేసి జడ్డంగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రంపచోడవరంలో మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరిని టిడిపి కార్యాలయంలోనూ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్ల వాణిశ్రీ, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఈతపల్లి సిరిమల్లిరెడ్డి, కె.శాంతిరాజు, ఆదివాసీ నాయకులు కంగల శ్రీనివాస్, పొడియం పండుదొర, బి.రెడ్డి, స్వప్న కుమారి, వరలక్ష్మి, పాపారావు, సుభకృష్ణ, అప్పయ్యదొర తదితరులను అరెస్టు చేసి, నిర్బంధించారు. సభ ముగిసిన తర్వాత వీరిని విడుదల చేశారు. ఈ అరెస్టులను సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ తీవ్రంగా ఖండించారు.

కర్నూలును వీడని వైసిపి శ్రేణులు

- మూడు రోజులుగా అస్పత్రి ఎదుటే బైఠాయింపు
- ప్లకార్డులతో నిరసన- ఉద్రిక్తత

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి, క్రైం

ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి అరెస్టు ప్రచారం ముగియకపోవడంతో వైసిపి శ్రేణులు కర్నూలు విశ్వభారతి ఆస్పత్రిని వీడలేదు. మూడూ రోజులుగా ఆస్పత్రి ఎదుటే బైఠాయించి ఉన్నాయి. బుధవారం ఉదయం ప్లకార్డులతో వైసిపి శ్రేణులు ప్రదర్శన చేపట్టాయి. "దయచేసి తల్లి ఆరోగ్య పరిస్థితి గురించి ఆలోచించండి..కొంత సమయం ఇవ్వండి..మీము సిబిఐకి సహకరిస్తాము.." అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవినాష్‌రెడ్డికి మద్దతు తెలిపారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బివై.రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హఫీజ్ ఖాన్, కోడుమూరు ఎమ్మెల్యే జె.సుధాకర్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. వైసిపి నాయకులు ఆందోళన కొనసాగిస్తుండడంతో కర్నూలు విశ్వభారతి ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత కొనసాగుతోంది. పోలీసులు భారీగా మోహరించారు. ఆస్పత్రి ఎదుట రోడ్డును వైసిపి నాయకులు పూర్తిగా ఆక్రమించుకోవడంతో ఆ దారిలో ఇతర ఆస్పత్రులకు వెళ్లేందుకు రోగులు, రోగుల బంధువులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నెల 19న అవినాష్‌రెడ్డి తల్లి లక్ష్మమ్మ గుండెనొప్పితో విశ్వభారతి ఆస్పత్రిలో చికిత్స కోసం చేరగా అవినాష్‌రెడ్డి కూడా ఆస్పత్రిలోనే ఉన్న విషయం తెలిసిందే.

మీడియాతో మాట్లాడుతున్న విమలరెడ్డి

అవినాష్ ఏ తప్పుచేయలేదు : విమలరెడ్డి

అవినాష్ ఏ తప్పు చేయలేదని వైఎస్ వివేకానందరెడ్డి సోదరి వైఎస్.విమలరెడ్డి అన్నారు. కర్నూలు విశ్వభారతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అవినాష్‌రెడ్డి తల్లి లక్ష్మమ్మను ఆమె బుధవారం పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి గృహంలో ఆమె మీడియాతో మాట్లాడారు. వివేకాను తమ కుటుంబ సభ్యులు చంపలేదని మొదట చెప్పిన సునీత.. ఇప్పుడు ఇలా ఎందుకు నిర్ణయం మార్చుకున్నారో తెలీదన్నారు. ఆమె చేస్తుంది తప్పు అని చెప్పినందుకు తనతో సునీత మాట్లాడటం లేదని చెప్పారు. ఈ కేసులన్నీ ఎంత దూరం పోతాయో అర్థంకావడం లేదన్నారు. యూట్యూబ్‌లలో సరైన వార్తలు రావడం లేదని, ఇష్టం వచ్చినట్లు ఛానళ్లలో మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకానందరెడ్డి మంచి పేరుతో జీవించారని, ఆయన పేరును చెడగొడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. న్యాయం ఆలస్యంగా వచ్చినా కరెక్ట్‌గా వస్తుందని పేర్కొన్నారు.

'వాస్తవాలు' చర్చించాలి

(మొదటిపేజీ తరువాయి)

మానవ హక్కుల పరిస్థితి భారత్‌ను మించిపోయేంత గొప్పగా ఏమీ లేవని పేర్కొన్నారు. అందువల్ల మనమంతా నిజాలు మాట్లాడుకోవాల్సివుందన్నారు. అలాగే నిజాలు నిర్భయంగా మాట్లాడటం కూడా నేర్చుకోవాలన్నారు. భారత దేశంలో ముస్లింలు, ఇతర మైనార్టీలు తీవ్రమైన వివక్షకు గురౌతున్నారని, రాజకీయ నాయకులు వారిపై తీవ్ర అణిచివేత కొనసాగిస్తున్నారని, వీటన్నింటికి బిబిసి డాక్యుమెంటరీ దర్పణం పట్టిందని ఆయన తెలిపారు.

అధికారిక గణాంకాల ప్రకారమే గుజరాత్ నరమేధంలో రెండు వేల మందికిపైగా ముస్లింలు హత్యకు గురయ్యారని ఆయన వాపోయారు. మూడు నెలల పాటు నిర్విరామంగా మారణకాండ కొనసాగినా అప్పటి పాలకులు మొద్దు నిద్దర నటించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇంత జరిగినా ఈ మత ఘర్షణల్లో మోడీ ప్రమేయానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించలేదని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) క్లీన్‌చిట్ ఇచ్చిందన్నారు. అయితే మోడీకి ప్రత్యక్ష ప్రమేయముందన్న విషయాన్ని బ్రిటన్ ప్రభుత్వం రూపొందించిన నివేదిక బట్టబయలు చేసిందని, ఇదే విషయాన్ని బిబిసి డాక్యుమెంటరీలో కూడా పేర్కొన్నారని సెనెటర్ జాన్ తెలిపారు. ముస్లిం మహిళలపై వ్యవస్థీకృతంగా అత్యాచారాలకు పాల్పడటం మొదలుకొని అన్ని నైతిక ప్రామాణికాలకు తిలోదకాలు ఇచ్చేసి యథేశ్చగా హింసాకాండ సాగించేందుకు నాటి బిజెపి ప్రభుత్వమే కారణమని బ్రిటన్ నివేదిక బట్టబయలు చేసిందన్నారు. 'హిందువులు ఆగ్రహంతో ఉన్నారు. ఏమి జరిగినా మీరు జోక్యం చేసుకోవద్దు' అంటూ పోలీసులకు మోడీనే స్వయంగా ఆదేశాలు జారీ చేసినట్లు బ్రిటీష్ అధికారులను ఉటంకిస్తూ డాక్యుమెంటరీలో పేర్కొన్నారు. వలస వాద మైండ్‌సెట్‌తో ఈ డాక్యుమెంటరినీ బిబిసి రూపొందించిందని ఆరోపించిన మోడీ సర్కార్ భారత్‌లో ప్రదర్శనపై నిషేదం విధించింది. అంతేకాదు ఈ డాక్యుమెంటరీ వెలుగులోకి వచ్చిన వెనువెంటనే న్యూఢిల్లీలోని బిబిసి కార్యాలయాలపై కేంద్ర దర్యాప్తు సంస్థల చేత సోదాలు కూడా జరిపించి వేధింపులకు గురి చేసిన సంగతి విదితమే.

బహిష్కరిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి దీనిని సమర్థించుకునే ప్రయత్నం చేశారు.

రాష్ట్రపతే ఎందుకు ప్రారంభించాలి?

ఈ నెల 28న జరిగే పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధానికి దారితీస్తోంది. ఈ భవనాన్ని ప్రధాని మోడీ ప్రారంభించడాన్ని ప్రతిపక్షాలు తప్పుపడుతున్నాయి. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతికి, పార్లమెంటుకు విడదీయరాని సంబంధం ఉంది. పార్లమెంటులో రాష్ట్రపతి ఒక భాగం. అందుకే నూతన భవనాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఆ పార్టీ నేతలు మనీష్ తివారీ, శశి థరూర్‌లు ఇదే డిమాండ్ వినిపించారు. అయితే కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి తప్పుడు భాష్యం చెబుతోందని కేంద్ర మంత్రి హర్‌దీప్ పూరి విమర్శించారు. అయితే దీనిపై తివారీ ఘాటుగానే స్పందించారు. పూరి వేరే రాజ్యాంగాన్ని చదువుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగంలోని 79వ అధికరణను ప్రస్తావించారు. దేశానికి పార్లమెంట్ ఉండాలని, అందులో రాష్ట్రపతి, ఉభయసభలు భాగస్వాములని ఆ అధికరణ చెబుతోందని గుర్తు చేశారు.

రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతికి కార్యనిర్వాహక, శాసనపరమైన, న్యాయపరమైన, అత్యవసర, సైనిక అధికారాలు ఉంటాయి. శాసనపరమైన అధికారాలలో ఉభయసభలు.... ఎగువసభ రాజ్యసభ, దిగువసభ లోక్‌సభ కూడా ఉంటాయి. రాజ్యాంగంలోని 74(1) అధికరణ ఏం చెబుతోందంటే... 'ప్రధాని నాయకత్వంలో మంత్రిమండలి పనిచేస్తూ రాష్ట్రపతికి సహాయకారిగా ఉంటూ సలహాలు ఇవ్వాలి. ఆ సలహాల మేరకు రాష్ట్రపతి నడుచుకోవాలి. అయితే ఆ సలహాలను మరోసారి పరిశీలించాలని మంత్రిమండలిని రాష్ట్రపతి కోరవచ్చు. మంత్రిమండలి దానిని పాటించవచ్చు. పాటించకపోవచ్చు. పున:పరిశీలన తర్వాత మంత్రిమండలి ఇచ్చే సలహా ప్రకారం రాష్ట్రపతి నడుచుకోవాల్సి ఉంటుంది'. ఇక 87వ అధికరణ ప్రకారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ప్రతిసారీ రాష్ట్రపతి ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంటుంది. పార్లమెంట్ ఆమోదం పొందిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేయకపోతే అవి చట్టరూపం దాల్చవు. ఈ విధంగా భారత రాజ్యాంగం పార్లమెంట్ పనితీరులో రాష్ట్రపతికి ప్రముఖ పాత్ర ఇచ్చింది.

అంతిమయాత్రకు తరలివచ్చిన సాహితీవేత్తలు,ప్రజాప్రతినిధులు

విశ్వనాథరెడ్డికి కన్నీటి వీడ్కోలు

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల (కడప)

కుటుంబీకులు, సాహితీ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజల అశ్రు నయనాల మధ్య సాహితీ మకుటం, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కేతు విశ్వనాథరెడ్డికి తుది వీడ్కోలు పలికారు. వైఎస్‌ఆర్ జిల్లా ఎర్రగుంట్ల మండలంలోని ఆయన స్వగ్రామం రంగసాయిపురంలో బుధవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. అభ్యుదయ సాహిత్యం కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన శ్రామిక జనపక్షపాతి కేతు విశ్వనాథరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ఆయన మరణం రచనా ప్రపంచానికే తీరని లోటని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగా సురేష్ పేర్కొన్నారు. భారతీయ సాహిత్యంలో తెలుగు కథను ఉన్నత శిఖరానికి చేర్చిన కథకుడు కేతు అని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ కొనియాడారు. కేతు విశ్వనాథరెడ్డి అంత్యక్రియల్లో మాజీ మంత్రి డాక్టర్ డిఎల్.రవీంద్రారెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలే సుధీర్‌రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం, విశాఖ

ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపైనా ఉందని స్టీల్‌ప్లాంట్ ఒబిసి యూనియన్ అధ్యక్షుడు బి అప్పారావు అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 832వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ ఒబిసి యూనియన్ నాయకులు, కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే రిజర్వేషన్లు అమలవుతాయని తెలిపారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లకు తావుండదన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ రంగ సంస్థల పట్టుకొమ్మలని పేర్కొన్నారు. ప్లాంటును కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఒబిసి యూనియన్ కట్టుబడి ఉందన్నారు. ఈ దీక్షలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, ఒబిసి యూనియన్ నాయకులు ఉండవల్లి శ్రీనివాసరావు, కోయిలాడ శ్రీనివాసరావు, రామకృష్ణ మొహిద్దీన్ పాల్గొన్నారు.

సిఎంతో జర్మనీ కాన్సుల్ మైఖేల్ కుచ్లర్ భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో భారత్‌లో జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ కుచ్లర్ బుధవారం క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు, అవకాశాలపై వీరిరువురూ చర్చించారు. ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా సిద్ధంగా ఉన్నామని సిఎం వెల్లడిస్తూనే రాష్ట్రంలో పారిశ్రామికంగా అనుసరిస్తున్న పారదర్శక విధానాలను వివరించారు. సుశిక్షతులైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కుచ్లర్ వెల్లడించారు. ఈ భేటీలో సిఎం స్పెషల్ సిఎస్ పూనం మాలకొండయ్య, జర్మనీ రాయబార కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల కుంభకోణం కేంద్రానికి కనపడటం లేదా? : టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఢిల్లీలో మద్యం కుంభకోణంలో అరెస్టులు చేయిస్తోన్న కేంద్ర ప్రభుత్వానికి ఎపిలో స్మార్ట్‌మీటర్ల కుంభకోణం కనపడటం లేదా? అని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వెంటనే స్పందించి ఈ కుంభకోణంలో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ మీటర్ల టెండర్ల కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తమ్ముడి కళ్లల్లో ఆనందం చూడటానికి సిఎం జగన్ ఈ కుంభకోణానికి తెరలేపారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల కాంట్రాక్టులను వైఎస్ అవినాష్‌రెడ్డి బినామీ కంపెనీ షిరిడీ సాయికి కట్టబెట్టడంలో రూ.29 వేలకోట్ల కుంభకోణం దాగి ఉందన్నారు. కడపలోని షిరిడీ సాయి కంపెనీ కార్యాలయంలో వైఎస్ అవినాష్ రెడ్డి, ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎమ్‌డి సమక్షంలోనే ఈ డీల్ జరిగిందని ఆరోపించారు. దేశంలో స్మార్ట్‌మీటర్ విలువ రూ.10 వేలలోపు ఉండగా, ఎస్‌పిడిసిఎల్ పరిధిలో రూ.36,975గా నిర్ణయించడంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు. స్మార్ట్‌మీటర్ల కాంట్రాక్టులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా మూడు డిస్కమ్‌ల సిఎమ్‌డిలను కోరితే స్పందించలేదన్నారు.

పిల్లల బాధ్యత తండ్రిదే : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

ముస్లిముల్లో సున్నీ తెగకు చెందిన వాళ్లల్లో పిల్లల సంరక్షణ బాధ్యత చట్ట ప్రకారం తండ్రిదేనని, అత్తమామల దగ్గరున్న పిల్లలను తండ్రి తీసుకెళితే అది కిడ్నాప్ కాబోదని హైకోర్టు తీర్పు చెప్పింది. పిల్లల్ని తల్లి తన వద్దనే ఉంచుకోవడం హక్కు కానేకాదని తీర్పులో పేర్కొంది. అనంతపురం జిల్లా గుత్తిలోని జంగాల కాలనీలో వివాహిత తన పిల్లలతో తల్లిదండ్రుల వద్ద ఉంటున్నారు. భర్త తన బంధువులతో కలిసి వచ్చి పిల్లల్ని తీసుకెళ్లాడు. భర్తపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని భర్త హైకోర్టును ఆశ్రయించారు. కొడుకుకు ఏడేళ్లు, కూతురుకు రెండేళ్లు వచ్చే వరకు సున్నీ ముస్లిములకు తండ్రే చట్టబద్ధ సంరక్షకుడని ఆయన తరపున న్యాయవాది వాదించారు. కిడ్నాప్ కేసు కొట్టేయాలని కోరారు. హైకోర్టు స్పందిస్తూ.. పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను రద్దు చేస్తూ తీర్పు చెప్పింది.

తుళ్లూరు దీక్షా శిబిరం వద్ద ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)

దీక్షా శిబిరాన్ని చుట్టుముట్టారు. శిబిరానికి ఎవరూ రావద్దంటూ తాళ్లను అడ్డుగా ఉంచారు. శిబిరానికి సమీపంలోని దుకాణాలను మూసివేయించారు. అప్పటికే దీక్షా శిబిరం వద్ద ఉన్న జడ శ్రావణ్ కుమార్‌తోపాటు కొంతమంది న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేసి తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శ్రావణ్ కుమార్ అరెస్టును నిరసిస్తూ దీక్షా శిబిరంలో నిరసనకు దిగిన అమరావతి బహుజన జెఎసి కన్వీనర్ చిలకా బసవయ్యను, రైతులను, మహిళా రైతులను ఈడ్చుకుంటూ తీసుకెళ్లి పోలీస్ వాహనం ఎక్కించారు. ఈ తోపులాటలో కిందపడిపోయిన ఒక మహిళకు గాయాలయ్యాయి. పోలీసుల చర్యను తుళ్లూరు దీక్షా శిబిరం వద్ద రైతులు తీవ్రంగా ఖండించారు. ఉద్దండరాయునిపాలెంలో దళిత జెఎసి నాయకులు పులి చిన్నాను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. వెలగపూడి, మందడం, వెంకటపాలెం తదితర రైతు దీక్షా శిబిరాల వద్ద కూడా పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. 26న వెంకటపాలెంలో సిఎం సభ నేపథ్యంలో తమను భయపెట్టాలనే దుర్బుద్ధితో పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారని రైతులు విమర్శించారు. తుళ్లూరు స్టేషన్‌కు తరలించిన వారిని పోలీసులు ఆ తర్వాత విడుదల చేశారు. అరెస్టులను సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి ఒక ప్రకటనలో ఖండించారు.

గంగిరెడ్డి బెయిల్ విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ కేసుపై విచారణ శుక్రవారం నాటికి వాయిదా పడింది. గంగిరెడ్డికి బెయిల్ మంజూరు చేయడంతోపాటు కస్టడీ తరువాత విడుదల తేదీని ఖరారు చేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ వివేకానందరెడ్డి కుమార్తె సునీత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై బుధవారం జస్టిస్ పిఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సిబిఐ తరపున న్యాయవాది ఎఎస్‌జి సంజయ్ జైన్ వాదనలు వినిపిస్తూ.. ఇదో ఎనిమిదో వింత అని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో తాము కౌంటర్ దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఒక్కరోజు సమయం ఇచ్చి విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తాము కూడా ప్రత్యేక ఎస్‌ఎల్‌పిని దాఖలు చేసినట్లు గంగిరెడ్డి తరపున న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గంగిరెడ్డి దాఖలు చేసిన ఎస్-ఎల్‌పి, ఇతర అప్లికేషన్లను సునీత పిటిషన్‌కు జత చేయాలని ధర్మాసనం సూచించింది. అన్నిటినీ కలిపి విచారిస్తామంటూ తదుపరి విచారణను ఈ నెల 26కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

అఖిలప్రియ దంపతులకు బెయిల్

ప్రజాశక్తి-కర్నూలు లీగల్

మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, ఆమె భర్త భార్గవ్ రామ్‌కు కర్నూలు కోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. కస్టడీ కోసం పోలీసులు వేసిన పిటిషన్‌ను కర్నూలు కోర్టు తోసిపుచ్చింది. ఇటీవల టిడిపి నేత ఎవి సుబ్బారెడ్డిపై దాడి కేసులో అఖిల ప్రియను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డవారిని అరెస్టు చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కర్నూలు నగరంలో జర్నలిస్టులపై దాడులకు పాల్పడ్డ కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి అనుచరులను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడైన అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ కర్నూలుకు వచ్చిన నేపథ్యంలో వార్తా సేకరణ కోసం వెళ్లిన జర్నలిస్టులపై భౌతికదాడులకు పాల్పడటంతోపాటు ఫోన్‌లు, కెమెరాలను లాక్కోవడం తగదన్నారు. మోడీ, అమిత్ షా కనుసన్నల్లో సిబిఐ పనిచేస్తోందని అవినాష్‌రెడ్డి కేసులో మరోమారు రుజువైందన్నారు.

నైపుణ్యం పెంపుదలకు శిక్షణ

సమగ్ర శిక్షా ఎస్‌పిడి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రతి విద్యార్థిలో తరగతి గది నైపుణ్యాలు, సామర్థ్యాలు పెంపొందేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని సమగ్ర శిక్షా డైరెక్టర్ బి శ్రీనివాసరావు అన్నారు. 'అభ్యసన అభివృద్ధి' అనే కార్యక్రమంలో భాగంగా శిక్షణ సదస్సు బుధవారం ముగిసింది. పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్షా ఆధ్వర్యంలో యూనిసెఫ్, సేవ్‌ది చిల్డ్రన్ భాగస్వామ్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌పిడి పాల్గొన్నారు. పాఠశాలల్లో విద్యాభివృద్ధి కోసం మనబడి నాడు-నేడు ద్వారా మౌలిక వసతుల కల్పన, జగనన్న విద్యాకానుక, అమ్మఒడి, గోరుముద్ద వంటి పథకాల ద్వారా కృషి చేస్తోందన్నారు. ఈ వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పది జిల్లాల్లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి 'అభ్యసన అభివృద్ధి' కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాల కో-ఆర్డినేటర్ టివిఎస్ రమేష్, సిప్స్ కార్యక్రమ నిర్వహణాధికారి ఎన్ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పసిడికి పండగొచ్చింది

- రూ.2 వేలు నోట్లతో కొనుగోలు!

ప్రజాశక్తి- కలెక్టరేట్, విశాఖపట్నం

వివాహాది శుభకార్యాలు, అక్షయ తృతీయ వంటి సమయాలలో బంగారం కొనుగోలు అధికంగా ఉంటుంది. అవేమీ కాకుండా ఇప్పుడు అనుకోకుండా బంగారం కొనుగోలు ఒక్కసారిగా పెరిగింది. అన్ని తరగతుల ప్రజలూ బంగారం కొనడం వల్ల అమ్మకాలు పెరిగాయని భావించడానికి వీలులేదు. రూ.2 వేలు నోట్లను లక్షల కొద్ది దాచి పెట్టుకున్న వారు వాటితో ఇప్పుడు బంగారం కొనేందుకు పరుగులు తీస్తున్నారు. రూ.2 వేలు నోట్లను చలామణిలో ఉంచొద్దని, సెప్టెంబర్‌లోగా ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను బ్యాంకుల్లో జమ చేసుకోవాలని రిజర్వ్ బ్యాంకు కొన్ని షరతులతో ఆమోదం తెలిపింది. ఈ షరతులను అంగీకరించి బ్యాంకుల్లో పెద్ద మొత్తంలో రూ.2 వేల నోట్లను జమ చేస్తే కొన్ని చిక్కులు వచ్చే వీలు ఉందని భావించి కొందరు తమ వద్ద ఉన్న ఈ నోట్లతో బంగారాన్ని పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగా పారిశ్రామిక రాజధానిగా పేరున్న విశాఖలో బంగారం దుకాణాలకు అనుకోకుండా పండగ వచ్చినట్లయింది. తక్కువ మొత్తంలో కాకుండా, అధిక మొత్తంలో ఈ నోట్లతో బంగారం కొనుగోలు చేసేందుకు వస్తున్నారని ఒక బంగారం వర్తకుడు తెలిపారు. నగరంలోని ద్వారకానగర్, ఆశీలుమెట్ట ప్రాంతంలో పెద్దపెద్ద బంగారం షాపింగ్ మాల్స్ ఉన్నాయి. జగదాంబ జంక్షన్, పూర్ణ మార్కెట్, కురుపాం మార్కెట్, దొండపర్తి, గోపాలపట్నం, భీమిలి, గాజువాక, అనకాపల్లి ప్రాంతాలలో సుమారు 500 వరకు చిన్న, పెద్ద బంగారం షాపులు ఉన్నాయి. బంగారం వ్యాపారానికి ఆదరణ ఉండడంతో ఏటా 2 నుంచి 3 వరకు పెద్దపెద్ద బంగారం షాపింగ్ మాల్స్ నగరంలో వస్తున్నాయి. నగరంలో పండగలు, శుభకార్యాలు, వంటి రోజులలో రోజుకు రూ.20 కోట్ల మేర బంగారం అమ్మకాలు జరుగుతాయి. 10 నుంచి 20 కిలోల చొప్పున అమ్మకాలు ఉంటాయి. మిగిలిన రోజులలో ప్రతిరోజు రూ.2 కోట్ల మేర అమ్మకాలు ఉంటాయని ఒక వ్యాపారి తెలిపారు. ఇప్పుడు రూ.2 వేల నోటు సమస్య రావడంతో గత రెండు రోజులుగా 5 నుంచి 10 శాతం మేర బంగారు నగల అమ్మకాలు పెరిగాయని చెప్తున్నారు. నగరంలో మంగళవారం పది గ్రాముల మేలిమి బంగారం (24 క్యారెట్లు) ధర రూ.61,200, ఆర్నమెంట్ బంగారం పది గ్రాములు ధర రూ.56,300గా ఉంది.

రూ.2 వేలు నోటు తీసుకోబోమంటూ పెట్రోల్ బంకుల్లో నోటీసులు

పెట్రోలు బంకుల్లో తీసుకోని రూ.2 వేల నోట్లు

నగర పరిధిలోని పెట్రోలు బంకులలో రూ.2 వేలు నోట్లను తీసుకోవడం లేదు. రూ.100, రూ.200 విలువైన పెట్రోలు కొనుగోలు చేస్తూ రూ.2 వేలు నోట్లను ఇస్తున్నారు. దీంతో, 'రూ.2 వేల నోటు అంగీకరించబడదు' అంటూ పెట్రోల్ బంకుల యజమానులు నోటీసు బోర్డులు పెట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఎప్పుడు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో తమకు తెలియదని, పెద్ద మొత్తంలో రూ.2 వేలు నోట్లు తమ వద్ద ఉంటే ఇబ్బందులు వచ్చే వీలుందని బంకుల యజమానులు అంటున్నారు. దాదాపు రెండేళ్లుగా బంకులలో రూ.2 వేలు నోట్లను చూడలేదని, ఇప్పుడు రిజర్వ్ బ్యాంకు ప్రకటనతో ఈ నోట్లు బయటకు వస్తున్నాయని చెబుతున్నారు.

తిరుమల ఘాట్ రోడ్డులో ఎలక్ట్రిక్ బస్సు బోల్తా

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల నుంచి తిరుపతికి భక్తులతో వెళ్తున్న ఎలక్ట్రిక్ బస్సు బుధవారం మధ్యాహ్నం బోల్తా పడింది. తిరుమల నుంచి వస్తుండగా.. మొదటి ఘాట్‌రోడ్డులోని 29, 30వ మలుపు వద్ద డివైడర్‌ను ఢీకొన్న బస్సు లోయలోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో 44 మంది సందర్శకులు ఉన్నారు. ఆ సమయంలో విధులు ముగించుకొని అదే మార్గంలో వెళ్తున్న ఎస్‌పిఎఫ్ సిబ్బంది ప్రమాదానికి గురైన బస్సు అద్దాలను పగలగొట్టి చేసి సందర్శకులను కాపాడారు. ప్రమాదంలో బస్సు డ్రైవర్‌కు, పలువురు సందర్శకులకు స్వల్పంగా గాయాలయ్యాయి. వారిని రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తిరుమల ఘాట్ రోడ్డులో ప్రమాద ఘటనపై ఇఒ ధర్మారెడ్డి విచారణకు ఆదేశించారు. ఆర్‌టిసి ఎండితో మాట్లాడారు. ప్రస్తుతం టిటిడి వద్ద పది, ఆర్‌టిసి వద్ద వద్ద 65 ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయని, భవిష్యత్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

విచారణకు ఆదేశించిన ఆర్‌టిసి ఎండి

తిరుమల నుంచి తిరుపతి వెళ్తున్న విద్యుత్ బస్సు ప్రమాదానికి గురికావడంపై ఎపిఎస్‌ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆర్‌టిసి ఉన్నతాధికారులు నాగేంద్ర ప్రసాద్, విజయరత్నం, జితేంద్రనాథ్‌రెడ్డి విద్యుత్ బస్సులను నిర్వహిస్తున్న ఈవె ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులతో ప్రమాదంపై సమీక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు తావివ్వకుండా చేపట్టాల్సిన చర్యలపై ఆర్‌టిసి ఉన్నతాధికారులు కంపెనీకి పలు సూచనలు చేశారు. దీనిపై మూడు రోజుల్లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

ఏడు శాతం ఎగువన వృద్ధి

- ఆర్‌బిఐ గవర్నర్ అంచనా • ద్రవ్యోల్బణం ఆధారంగానే వడ్డీ రేట్లు

న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)లో భారత వృద్ధి రేటు 7 శాతం ఎగువన నమోదయ్యే అవకాశాలున్నాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అంచనా వేశారు. బుధవారం సిఐఐ కార్యక్రమంలో దాస్ మాట్లాడుతూ.. గడిచిన ఏడాదిలో అధిక వృద్ధి రేటు చోటు చేసుకోవచ్చన్నారు. చివరి త్రైమాసికంలో ఆశ్చర్యకరమైన గణంకాలు నమోదు కావొచ్చన్నారు. వ్యవసాయ రంగం అద్భుత ప్రగతిని కనబర్చిందని దాస్ పేర్కొన్నారు. మూలధనం, మౌలిక వసతుల రంగంలో ప్రభుత్వం అధిక వ్యయం చేసిందని దాస్ పేర్కొన్నారు. ప్రయివేటు రంగంలోనూ పెట్టుబడులు పెరిగాయని.. అదే విధంగా స్టీల్, సిమెంట్ రంగాల ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందన్నారు. తయారీ రంగం సామర్థ్య వినియోగంలో 75 శాతానికి చేరిందని ఇటీవల ఆర్‌బిఐ నిర్వహించిన సర్వేలో వెల్లడయ్యిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి 6.5 శాతం పెరుగొచ్చని దాస్ అంచనా వేశారు. రిటైల్ ద్రవ్యోల్బణం 4.7 శాతానికి పరిమితం కావొచ్చన్నారు. 2016లో రోజుకు 2.28 కోట్ల డిజిటల్ లావాదేవీలు నమోదు కాగా.. ప్రస్తుతం రోజుకు 37.75 కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయని తెలిపారు.

2022-23కు సంబంధించిన జిడిపి గణంకాలను ఈ నెల చివరి రోజున సిఎస్‌ఒ వెల్లడించే అవకాశం ఉంది.ద్రవ్యోల్బణం ఆధారంగానే వడ్డీ రేట్లు నిర్ణయం అవుతాయని దాస్ పేర్కొన్నారు. చాలా మంది రేట్ల పెంపును నిలిపివేయాలని తమను కోరుతున్నారని.. కానీ అది తమ చేతుల్లో లేదన్నారు. అది పూర్తి క్షేత్ర స్థాయి పరిస్థితులు, ఆర్థిక వ్యవస్థ పరపతి, ద్రవ్యోల్బణం ఇతర అంశాల ఆధారంగా రేట్ల నిర్ణయం జరుతుందన్నారు. భారత బ్యాంకింగ్ వ్యవస్థ స్థిరంగా, పటిష్టంగా ఉందన్నారు. రూ.2,000 నోట్ల మార్పిడి ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతుందన్నారు.

టిడ్కో గృహ లబ్దిదారునికి ఇంటి తాళం అందజేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్ తదితరులు

500 టిడ్కో గృహప్రవేశాలు

- పేదల సొంతింటి కల నిజం చేసిన వైసిపి :మంత్రి సురేష్

ప్రజాశక్తి-నరసరావుపేట (పల్నాడు జిల్లా)

అద్దె ఇంట్లో ఉంటూ సొంత ఇంటి కలను సాకారం చేసుకోలేమని నిరుత్సాహంతో ఉన్న ప్రతి పేద కుటుంబానికి పరిపూర్ణ స్థాయిలో ఇంటిని నిర్మించి ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

పల్నాడు జిల్లా నరసరావుపేటలో బుధవారం టిడ్కో గృహ లబ్దిదారునికి ఇంటి తాళం అందజేసి గృహప్రవేశ కార్యక్రమం ప్రారంభిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సురేష్ మాట్లాడారు. దాదాపు 15 ఎకరాల విస్తీర్ణంలో రూ .115 కోట్ల వ్యయంతో 1504 ఇంటి నిర్మాణం జరిగిందని, అందులో ప్రస్తుతం 500 గృహప్రవేశాలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ జిల్లా మొత్తంగా 12,502 గృహాలు మంజూరయ్యాయని, నియోజకవర్గాల వారీగా చిలకలూరిపేట 5520, నరసరావుపేట 1054, పిడుగురాళ్ల 2832, మాచర్ల 1056, వినుకొండ1140 గృహాలతో పాటు సత్తెనపల్లి నియోజకవర్గంలో 160 ప్లాట్లు మంజూ యాయని తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ టిడిపి నాయకులు టిడ్కో గృహాలు ప్రజలకు అందకుండా కోర్టు కేసులు వేస్తూ అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్, పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, జెడ్‌పిటిసి పి చిట్టిబాబు, ఎంపిపి ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

- ఇయు రాష్ట్ర మహాసభలో ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని ఎపిఎస్‌ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ 27వ రాష్ట్ర మహాసభ బుధవారం విజయవాడలో జరిగింది. ఈ మహాసభ ప్రారంభ కార్యక్రమానికి ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే ఆర్‌టిసిలో 1150కు పైబడి కారుణ్య నియామకాలు చేపట్టామన్నారు. మిగిలిన దరఖాస్తుదారులకు కూడా త్వరలోనే ఇస్తామని తెలిపారు. ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన ఎరియర్స్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ.. ఆర్‌టిసిలో కేడర్ స్ట్రెంగ్త్ పేరుతో ఉద్యోగులను కుదించే విధానాన్ని సరిచేయాలన్నారు. పెండింగ్‌లో వున్న మూడేళ్ల ఆర్జిత సెలవులకు సంబంధించిన నిధులు విడుదల చేయాలన్నారు. గతంలో వున్న అలవెన్సులన్నిటినీ కొనసాగించాలని కోరారు. అమరావతి జెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వంలో విలీనం ముందున్న రాయితీలను కొనసాగించాలన్నారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ రవీంద్ర, జి ఓబులేశు, ప్రభుత్వ సలహాదారు ఎన్ చంద్రశేఖరరెడ్డి తదితరులు మాట్లాడారు.

ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ఈ రాష్ట్ర మహాసభల్లో ఎంప్లాయిస్ యూనియన్ నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జివి నరసయ్య, కోశాధికారిగా సిద్ధిక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుబ్రహ్మణ్యరాజు, చీఫ్ వైస్ ప్రెసిడెంటుగా నాగేశ్వరరావు, ఎస్‌కె సుభాని, డిప్యూటీ జనరల్ సెక్రటరీలుగా ప్రభాకర్ యాదవ్, జి నారాయణరావు, ప్రసాద్, పి భానుమూర్తి తదితరులతో నూతన కమిటీ ఎన్నికైంది.

ఉద్యోగుల శ్రేయస్సు కోసమే పోరాటం

ఎపిజిఇఎ రాష్ట్ర కార్యదర్శి ఆస్కారరావు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ ఉద్యోగుల శ్రేయస్సు కోసమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) పోరాడుతోందని ఈ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆస్కారరావు అన్నారు. దీనికి అన్ని ఉద్యోగ సంఘాలు సహకరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్లను నెరవేర్చాలని . కాకినాడలోని ధర్నా చౌక్‌లో ఎపిజిఇఎ ఆధ్వర్యంలో బుధవారం ఉద్యోగులు రిలే దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్కారరావు మాట్లాడుతూ అధికారంలోకొచ్చిన వారంలోపు సిపిఎస్‌ను రద్దు చేస్తానని ఇచ్చిన హామీని సిఎం జగన్ మర్చిపోయారని అన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ప్రభుత్వం ఇప్పటికే రూ.రెండు వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఉద్యోగుల జిపిఎఫ్, జిఎల్ఐ సొమ్మును ఇతర కార్యక్రమాలకు మళ్లించడం తగదన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో 160 డిమాండ్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి లిఖిత పూర్వకంగా అందించామని తెలిపారు. సమస్యలపై అక్టోబర్ 31 వరకు వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి శ్రీకాంత్‌రాజు, ఆర్అండ్‌బి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ పాపారావు, జిల్లా అధ్యక్షుడు ఎం జగన్నాథం, జిల్లా కార్యదర్శి డాక్టర్ డి వీరయ్య పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలుపుతున్న ఎపిజిఇఎ నాయకులు

వైద్యారోగ్య శాఖలో జిఓ 71 ప్రకారం బదిలీ

- యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైద్యారోగ్య శాఖలో జిఓ నెంబరు 371 ప్రకారం చేస్తున్న మ్యూచువల్ బదిలీలను రద్దు చేసి జిఓ 71 ప్రకారం సాధారణ బదిలీలు నిర్వహించాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం వైద్యారోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరి ఎమ్‌టి కృష్ణబాబుకు యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి కె జగన్మోహన్‌రావు వినతిపత్రం అందజేశారు. జిఓ 371తో గ్రామీణ ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వివరించారు. ఈ జిఓలో అన్ని తరగతుల ఉద్యోగులకు అవకాశం లేదన్నారు. గుర్తింపు సంఘం నాయకులమని చాలా మంది ఒకే ప్రదేశంలో పనిచేస్తున్నారని, ఉద్యోగులకు ఆదర్శంగా వుండేలా వారికి కూడా బదిలీలు అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలను నివృత్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైద్యారోగ్యశాఖలో జిఓ 71 ప్రకారం సాధారణ బదిలీల ప్రక్రియ చేపట్టాలన్నారు.

క్రమశిక్షణకు కేరాఫ్ గురుకులాలు : చెల్లుబోయిన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

క్రమశిక్షణకు మారుపేరుగా గురుకుల వసతి గృహాలు ఉండాలని, విద్యార్థుల అభిరుచులను గమనిస్తూ, వారిని ప్రోత్సహిస్తూ విద్యను అందించినప్పుడే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని బిసి సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. విజయవాడ తుమ్మళపల్లి కళాక్షేత్రంలో బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బిసి సంక్షేమ వసతి గృహాల్లో పది, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థుల అభినందన సభ బుధవారం జరిగింది. సభలో మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ.. ఈ ఏడాది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, ప్రతి ఏడాదీ ఇలాగే మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
నెం.02(2)/ టీ.ఓ/ 2023-24 తేది.22.05.2023
2022-23 రహదారులు అత్యవసర మరమ్మత్తులు మొత్తము 2 పనులకు గాను అంచనా విలువ రూ. 67.00 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు తేది 29.05.2023 సా.3.గం. నుండి ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందవచ్చును. ఫోన్. 08672-252500.
సం/-కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) శాఖ, మచిలీపట్నం
DIPRNo.9588/CL/ADVT/1/1/2021-22

(భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్) రికవరీ ఆఫీసర్-II కార్యాలయం:
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020
ఫారం-17
(ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూలు నందలి రూల్ నెం. 53 చూడండి)
సేల్ ప్రొక్లమేషన్ ప్రక్రియ పరిష్కారం కొరకు నోటీసు
R.P. No.244 of 2018 in OA No.246 of 2015
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచ్, విజయవాడ
వర్సెస్
శ్రీ హనుమాల వెంకట సురేష్ కుమార్
టు:
(CD-1) శ్రీ హనుమాల వెంకట సురేష్ కుమార్, తండ్రి: రామకోటయ్య, డి.నెం. 48-12-167, ఇఎస్ఐ బస్ స్టాప్, గుణదల, విజయవాడ.
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి జారీ చేసిన ఒ.ఎ. నెం. 246/2015 కు సంబంధించిన తేది 08.01.2018 నాటి రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ. 59,85,307/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల ఏడు రూపాయలు) మరియు తేది 27/03/2015 నుండి @13.50% భవిష్యత్తు వడ్డీతో పాటు వసూలు చేయుటకు చర్యలలో భాగంగా దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తుల అమ్మకం కొరకు ఆదేశించినారు.
పైన పేర్కొన్న సర్టిఫికెట్ డెటార్స్ / డిఫెండెంట్స్ అయిన మీకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు జారీచేసిన పదిహేను దినముల తరువాత ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ ప్రక్రియ ద్వారా పరిష్కరించబడును. సదరు దిగువ తెలిపిన ఆస్తులపై ఎటువంటి లేదా ఏవేని ఎన్‌కంబ్రెన్స్‌లు, ఛార్జీలు, క్లెయిమ్‌లు లేదా బకాయిలు ఉన్నట్లయితే దిగువ సంతకందారుని యొక్క దృష్టికి తీసుకురావల్సిందిగా కోరటమైనది.
షెడ్యూలు ఆస్తి వివరములు:
షెడ్యూల్-బి: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు ఎస్ఆర్ఒ పరిధి, శాంతి నగర్, టి.ఎస్.నెం. 94/1, వార్డు నెం. 13, డబ్ల్యూపి వార్డు, 1000 చ॥గ॥ లేదా 836.1 చ॥మీ॥ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 47 లో మిగతా స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 39 లో ఆస్తి, పడమర: శాంతినగర్, రోడ్డు నెం. 13, ఉత్తరం: ప్లాట్ నెం. 43.
(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.17-05-2023 న జారీచేయడమైనది)
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

స్వాధీనతా ప్రకటన
డిసిబి బ్యాంక్
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద అనుబంధం-4 ప్రకారం)
ఏదైతే, క్రింది సంతకందారు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సెక్షన్ 13(2) క్రింద తేది: 16.03.2023 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు& సహ-రుణగ్రహీతలు, 1) శ్రీ సయ్యద్ ఇమామ్ ఆజం (రుణగ్రహీత), డోర్ నం.6-276, ఆంజనేయస్వామి టెంపుల్ ఎదురుగా, నూటక్కి, గుంటూరు, ఆం.ప్ర.-522302, మరియు: డోర్ నం.6-444, గోదావరి మెల్లెంపుడి రోడ్ ప్రక్కన, నూటక్కి, గుంటూరు, ఆం.ప్ర.-522302, 2) శ్రీమతి సయ్యద్ బాజీబీ (రుణగ్రహీత), డోర్ నం.6-276, ఆంజనేయస్వామి టెంపుల్ ఎదురుగా, నూటక్కి, గుంటూరు, ఆం.ప్ర.-522302 అనువారిని సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా వడ్డీ, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥వాటితోపాటు రుణ ఖాతా నంబర్లు: డిఆర్ఎంబివిఐఎ00436707 & డిఆర్‌బిఎల్‌విఐఎ00516190 లో చెల్లించాల్సిన బకాయి మొత్తాలు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు 16.03.2023 నాటికి మొత్తాలు రూ.4,78,638.13పై.లు (రూపాయలు నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల ముప్పై ఎనిమిది మరియు పదమూడు పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత, హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూలు 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇ ందు దిగువ వివరించిన ఆస్తిని 23 మే, 2023న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, సంబవించు వడ్డీ& ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥వాటితోసహా డిసిబి బ్యాంకు లిమిటెడ్ కు రూ.4,78,638.13 పై.లను చెల్లించుటకులోబడి ఉంటుంది.
ఆస్తి యొక్క షెడ్యూలు
గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ మంగళగిరి పరిధిల్లో మంగళగిరి మండలం, నూటక్కి గ్రామం& గ్రామపంచాయతిలో గల అసెస్మెంట్ నం.1644, డోర్ నం.6-276, బ్లాక్ నం.6, డోర్ నం.406/2లో 68.5చ.గ.లు లేదా 57.26చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన పాత ఆర్‌సిసి రూఫ్డ్ భవనము. సరిహద్దులు: తూర్పు: పంచాయత్ బజార్ 18.1అ.లు, దక్షిణం: షేక్ అబ్దుల్ సత్తార్ ఆస్తి 33.5అ.లు, పడమర: షేక్ హాజి అహ్మద్ ఆస్తి 18.7"అ.లు, ఉత్తరం: సయ్యద్ రహీం ఆస్తి 33.5"అ.లు.
తేది: 25.05.2023 అధీకృత అధికారి,
ప్రదేశం: గుంటూరు డిసిబి బ్యాంక్ లిమిటెడ్.

ADITYA BIRLA CAPITAL
ఆర్థిక పెట్టుబడుల రక్షిత సలహా
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: ఇండియన్ రాయన్ కాంపౌండు, వేరవల్, గుజరాత్ 362266.
బ్రాంచి ఆఫీసు: ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.40-2-5ఎ, సి.వి.ఆర్ చాంబర్, 6వ అంతస్తు, కళానికేతన్ ప్రక్కన, ఎం.జి.రోడ్, విజయవాడ-520010.
1. ఎబిహెచ్ఎఫ్ఎల్: అధీకృత అధికారి, శ్రీ రవి కుమార్ యాదవ్, సంప్రదించాల్సిన నం. 7899965229, శ్రీ దినేశ్ ఆర్. సంప్రదించాల్సిన నం.9940544482, మరియు చిరాగ్ లోఖండె సంప్రదించాల్సిన నం. 9773758208.
2. యాక్షన్ సర్వీస్ ప్రొవైడర్ (ఎఎస్‌పి): మెసర్స్ గ్లోబ్ టెక్ ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్- శ్రీ సామిర్ చక్రవర్తి; సంప్రదించాల్సిన నం. +91 9810029933, +91 1244470855,
email id- CARE@BestAuctionDeal.com
"అనుబంధం-4-ఎ"
(రూల్ 8(6) నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఇందు దిగువ వివరించిన స్థిరాస్తులు ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/ చార్జ్‌చేయబడినవి, వాటిని ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినవి మరియు రుణగ్రహీత మిత్రా మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మధుసూధన శర్మ మాగంటి మరియు మాగంటి సుబ్రమణ్యం నుండి ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ / సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిలను రియలైజ్‌చేయు తేదీ వరకు దానిపై తదుపరి వడ్డీ& ఇతర వ్యయాలు మరియు రూ.5,44,93,035.29 పై.లు (రూపాయలు ఐదు కోట్ల నలభై నాలుగు లక్షల తొంబై మూడు వేల ముప్పై ఐదు మరియు ఇరువై తొమ్మిది పైసలు మాత్రమే)లను రికవరీచేయుట కొరకు 14.06.2023న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" అనే ప్రాతిపదికన వేలం ద్వారా అమ్మకానికి పెట్టబడుతాయి.
రిజర్వు ధర మరియు ధరావత్తు డిపాజిట్ దిగువ విధంగా ఉంటుంది:
రిజర్వు ధర రూ.5,17,50,000/- (రూపాయలు ఐదు కోట్ల పదిహేడు లక్షల యాభై వేలు మాత్రమే) మరియు ధరావత్తు డిపాజిట్ (ఇఎండి) రూ.51,75,000/- (రూపాయలు యాభై ఒక లక్షల డెబ్బై ఐదు వేలు మాత్రమే) ధరావత్తు డిపాజిట్ చేయుటకు చివరి తేది 13.06.2023. ఆస్తిని పరిశీలించుటకు నిర్ణయించిన తేది 12.06.2023న ఉ॥ 11:00గం.ల నుండి సా॥ 04:00గం.ల మధ్య.
స్థిరాస్తి వివరణ
సిద్ధార్థనగర్, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520010 వద్దగల 535.92చ.గ.లు లేదా 448.10చ.మీ.ల విస్తీర్ణంతో వార్డు నం.32/4, సర్వే నం.18/1లో పంచాయత్ డోర్ నం.15-14, డోర్ నం.60-4-4, అసెస్మెంట్ నం. 1665(కొత్త), 1109(పాత) మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: 33'-0" వెడల్పు మున్సిపల్ రోడ్డు, పడమర: సిద్ధార్థ కాలేజికి చెందిన ఆస్తి, ఉత్తరం: ఇ.నం.60-4-5, దక్షిణం: ఇ.నం.60-4-3.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా.,
Https://homefinance.adityabirlacapital.com/ షార్ఫసీ యాక్ట్ క్రింద వేలం కొరకు ఆస్తులు లేదా https://BestAuctionDeal.com లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.
తేది: 25.05.2023 ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
ప్రదేశం: విజయవాడ అధీకృత అధికారి

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
డోర్ నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002.
స్వాధీనత ప్రకటన (రూల్-8(1) (స్థిరాస్తి వివరములు)
ఇందుమూలంగా యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకు పూర్వము యు.టి.ఐ బ్యాంక్ లిమిటెడ్ గా తెలిసిన) యొక్క అధీకృత అధికారి వారి నమోదిత కార్యాలయము: "త్రిసూల్", సామర్తేశ్వర్ గుడి ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ఇతర ప్రదేశములలో ఉన్న బ్రాంచీలు నందు గల యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002. వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు అందలి సెక్షన్ 13(12) తో కలిపి చదవబడే ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకుంటూ ఈ దిగువ తెలియజేసిన ఋణగ్రహీతలను బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
అప్లికెంట్/కో-అప్లికెంట్/హామీదారుల యొక్క పేర్లు / ఖాతా నెం.లు : 1) శ్రీ అక్కల వీర వెంకట సత్యనారాయణ, తండ్రి. అంజనేయులు, డి.నెం.4-48/5, ఆర్యవైశ్య కళ్యాణ మండపం దగ్గర, కొండపల్లి, ఇబ్రహీంపట్నం, విజయవాడ, కృష్ణా జిల్లా-521228. మరియు : శ్రీ అక్కల వీర వెంకట సత్యనారాయణ, C/o మెస్సర్స్ అక్కల వీర వెంకట సత్యనారాయణ, డి.నెం.9-94/1, 6 ట్యాప్స్ సెంటర్, పంచాయితీ ఆఫీస్ బోర్డ్, కొండపల్లి, ఇబ్రహీంపట్నం, విజయవాడ, కృష్ణా జిల్లా-521228. 2) శ్రీమతి అక్కల రమాదేవి, భర్త. అక్కల వీర వెంకట సత్యనారాయణ, డి.నెం.4-48/5, ఆర్యవైశ్య కళ్యాణ మండపం దగ్గర, కొండపల్లి, ఇబ్రహీంపట్నం, విజయవాడ, కృష్ణా జిల్లా-521228.
అకౌంట్ నెం. : PHR006900717034, డిమాండ్ నోటీసు తేదీ : 15.03.2023, స్వాధీనం నోటీసు తేదీ : 20.05.2023
బకాయి మొత్తం : రూ.6,43,951/- (అక్షరాల ఆరు లక్షల నలభై మూడు వేల తొమ్మిది వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) ఒప్పంద రేటుపై భవిష్యత్తు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టాలు మొదలైనవి వాటిపై ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయించాలని అన్నారు.
షెడ్యూల్ ఆస్తి వివరములు : కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి గ్రామ పంచాయితీ, కొండపల్లి గ్రామం, వైడ్ ఆర్.ఎస్.నెం.211/2ఎ, విజిటి, ఉడా లే-అవుట్ వైడ్ ఎల్.పి.నెం.7/87 నందు విస్తీర్ణం 342.14 చ॥గ॥లుఫి లేదా 286.073 చ॥మీ॥లులోని ఖాళీ భూమి శ్రీ అక్కల వీర వెంకట సత్యనారాయణ గారి పేరున ఉన్న వైడ్ రిజిష్టర్డ్ అమ్మకం డీడ్ దస్తావేజు నెం.2682/2013 ప్రకారం హద్దులు : ఉత్తరం : వైడ్ ప్లాట్ నెం.23 డా॥ రవి గారికి చెందిన భూమి - 70 అ॥లు, దక్షిణం : వైడ్ ప్లాట్ నెం.21 గొట్టిముక్కల వెంకటేశ్వర రావు గారికి చెందిన భూమి - 70 అ॥లు, తూర్పు : మురికిపూడి సుధాకర రావు గారికి చెందిన భూమి - 44 అ॥లు, పడమర : 33' అ॥ల వెడల్పు రోడ్డు - 44 అ॥లు.
పైన తెలియజేయబడిన నోటీసు నందు బకాయి మొత్తములను డిమాండ్ నోటీసులు స్వీకరించిన 60 దినములలోగా చెల్లింపు చేయవలసినదిగా కోరినారు. అయినప్పటికినీ సదరు నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను తిరిగి చెల్లింపులో ఋణగ్రహీతలు విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు తమకు పై చట్టం యొక్క 13(4) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8తో కలిపి చదవబడే ప్రకారం తమకు లభించిన అధికారములను వినియోగించుకుంటూ పైన చెప్పబడిన తేదీలలో సదరు ఆస్తులను స్వాధీనత చేసికొని ఉన్నారని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలను హెచ్చరించడమైనది. సాధారణ ప్రజానీకము మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు ఈ నోటీసు ద్వారా చేయు హెచ్చరిక ఏమనగా పైన చెప్పబడిన ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదు, అట్లు జరపబడిన ఎడల అట్టి లావాదేవీలు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, వారి యొక్క పైన చెప్పబడిన నోటీసు నందు బకాయి మొత్తములు మరియు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు మొదలగునవి ఛార్జ్‌కి లోబడి ఉండును.
సదరు పై సర్ఫేసి 2002 చట్టం యొక్క సెక్షన్ 13 నందు సబ్-సెక్షన్ 8 లో గల నిబంధనలకు లోబడి ఋణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకొనుటకు శ్రమించు కాలపరిమితిని దయచేసి గమనించవలసినదిగా కోరడమైనది.
సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే ఈ నోటీసు ప్రచురణ తేదీకి ముందుగా ఏ సమయములోనైనా వారి బకాయి మొత్తములు మరియు ఇతర అన్ని కాస్ట్స్, ఛార్జీలు మరియు వారిచే చేయబడిన ఖర్చులుతో కలిపి చెల్లించిన ఎడల లేదా బహిరంగ వేలం లేదా కొటేషన్లు లేదా టెండర్లు బహిరంగ లేదా ప్రైవేటు వారి నుండి స్వీకరించిన, ట్రీటీ, లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు ముందుగానే పూర్తిగా చెల్లించవలెను.
1) సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే ఈ హామీ ఆస్తులు లీజు ద్వారా, అసైన్‌మెంటు లేదా విక్రయం ద్వారా బదిలీ చేయబడదు; మరియు
2) సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఈ ఆస్తుల విక్రయం వంటి ఏదేని చర్యలు తీసుకొనుటకు తగినంత ముందుగానే వారి బకాయి మొత్తములు ఈ సబ్-సెక్షన్ క్రింద పూర్తిగా చెల్లించినచో వారిచే బదిలీ లేదా లీజు లేదా ఆస్తుల విక్రయం వంటి తదుపరి తీసికొనబడవు.
తేది : 20.05.2023 ప్రదేశము : విజయవాడ సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

ఆర్భాటం కాకూడదు

రాజుల కాలంలో తమ రాజ్యంలో ప్రజా సమస్యలను వేగుల ద్వారా తెలుసుకొని పరిష్కరించేవారు. స్వయంగా రాజులే మారువేషాల్లో పర్యటించి జనం బాధలు ఆకళింపు చేసుకొని తీర్చేవారు. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందాక హెల్ప్‌లైన్లు, టోల్‌ఫ్రీ నెంబర్లు వచ్చాయి. తమ సంక్షేమ పాలనలో ప్రజలెదుర్కొంటున్న సమస్యలు విని వాటిని నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్నకు చెబుదాం' అనే కార్యక్రమాన్ని మే 9న ప్రారంభించింది. అన్ని రకాల అర్హతలూ ఉండి కూడా సంక్షేమ పథకాలు అందనివారు, ప్రభుత్వ సేవల నిమిత్తం '1902' అనే నెంబర్‌కు ఎవరైనా కాల్ చేయవచ్చు. ఫిర్యాదును రికార్డు చేసుకొని సంబంధిత డిపార్టుమెంట్ అధికారికి రిఫర్ చేస్తారు. అర్జీకి యువర్ సర్వీస్ రిక్వెస్ట్ (వైఎస్ఆర్) పేరిట ఒక ఐడి కేటాయిస్తారు. స్టేటస్‌పై ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్, ఐవిఆర్ఎస్ ద్వారా మొబైల్‌కు ఇన్ఫర్మేషన్ వస్తుంది. 24క్ష్మ7 ప్రాతిపదికన పని చేసే ఈ హెల్ప్‌లైన్‌ను నేరుగా సి.ఎం. కార్యాలయం పర్యవేక్షిస్తుంది. టోల్‌ఫ్రీ నెంబర్, వెబ్‌సైట్ ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి జగన్ చెప్పిందిది. హెల్ప్‌లైన్ మొదలై రెండు వారాలు దాటింది. సమస్యల పరిష్కారం కోసం కిందిస్థాయిలో కాళ్లరిగిపోయేలా తిరుగుతున్న బాధితులు, తమ గోడు ముఖ్యమంత్రి వింటారు, ఆయన దృష్టికెళ్తుంది అని ఆశపడగా, ఆదిలోనే నిరాశ ఎదురవుతోంది. కాల్స్ కలవట్లేదు. కలిసినా సమస్యకు పరిష్కారం లభించట్లేదు.

హెల్ప్‌లైన్‌కు ప్రభుత్వం పరిమితులు విధించింది. కేవలం వ్యక్తిగత సమస్యలపైనే కాల్ చేయమంది. పెన్షన్, రేషన్‌కార్డు, ఇటువంటివి. ఇప్పటికే నవరత్న పథకాలను సంతృప్త స్థాయిలో అర్హులందరికీ అందించామని ఘంటాపథంగా ప్రకటించిన సర్కారు, తిరిగి వాటిపైనే ఫిర్యాదులు ఆహ్వానించడం దేనికో అర్థం కాదు. హెల్ప్‌లైన్ సామూహిక సమస్యలను అంటుకోబోదు. ఉదాహరణకు ధాన్యం కొనట్లేదని రైతు ఎవరైనా ఫిర్యాదు చేస్తే అది సామూహిక సమస్య అవుతుందా, వ్యక్తిగతమా? నకిలీ, కల్తీ విత్తనాల బెడద ఏ కేటగిరీ సమస్య? ఆరోగ్య సేవలకు సంబంధించినవీ? ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం కమ్యూనిటీ ప్రాబ్లమ్స్ కింద జమకడితే ఎలా? కార్పొరేట్ విద్యాసంస్థలు, ఆస్పత్రుల ఆగడాలు ఏ రకం సమస్యల కిందికొస్తాయి? దళితులు, మహిళలపై దాడుల పరిస్థితేంటి? ఫలానా రకం ఫిర్యాదులే చేయాలి అనే ఆంక్షలు ప్రజలకు విధించిన పక్షంలో ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ వలన ప్రజలకు పెద్దగా ఒరిగేదేమీ ఉండదు.

ప్రభుత్వం ప్రతి సోమవారం 'స్పందన' కార్యక్రమం అన్ని స్థాయి ప్రభుత్వ ఆఫీసుల్లో నిర్వహిస్తోంది. ప్రజలు మహజర్లు సమర్పిస్తున్నారు. 'స్పందన' వినతుల స్థితిగతులపై స్వయంగా ముఖ్యమంత్రి సమీక్షిస్తున్నారు. అయినా అర్జీలు బుట్టదాఖలవుతుండటంతో 'స్పందన'పై ప్రజల్లో స్పందన తగ్గింది. తాజాగా ప్రారంభించిన 'జగనన్నకు చెబుదాం' సైతం అంతకన్నా భిన్నంగా లేదు. ఎన్ని ఫిర్యాదులొచ్చాయి, వేటిని పరిష్కరించారు అనే విషయాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు వెల్లడిస్తే పారదర్శకత అనిపించుకుంటుంది. ఫిర్యాదుదారులకు వ్యక్తిగతంగా వెల్లడిస్తే సరిపోదు. గత టిడిపి ప్రభుత్వంలో నిర్వహించిన ప్రజావాణి, పీపుల్స్ ఫస్ట్, తదితరాలు ఆర్భాటానికే పనికొచ్చాయి. ప్రస్తుత వైసిపి ప్రభుత్వమూ అదే ధోరణిలో కొనసాగుతోంది. అధికారంలోకొచ్చిన నాలుగేళ్ల తర్వాత ఎన్నికల ఏడాదిలో హెల్ప్‌లైన్ ఆలోచన స్ఫురించింది. గతంలో ప్రజలను నేరుగా కలిసేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 'ప్రజాదర్బార్'ను నిర్వహించారు. 'రాజన్న రాజ్యం' అని చెప్పిన సిఎం జగన్ మోహన్‌రెడ్డి సైతం అటువంటిది నడుపుతారనే ప్రచారం సాగింది. ప్రజాస్వామ్యంలో జనం సమస్యలు విని త్వరితగతిన పరిష్కరించడం ప్రభుత్వాల బాధ్యత. కేవలం ప్రచారార్భాటం కోసమే హెల్ప్‌లైన్ అయితే ప్రజలకు అటువంటి కార్యక్రమాలపై విశ్వాసం పోతుంది.

మహనీయుల మాట

మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి.
అందుకే దేవుడి మీద కానీ
మహానుభావుల మీద కానీ
ఆధారపడవద్దు.

- బి.ఆర్.అంబేద్కర్,
భారత రాజ్యాంగ నిర్మాత.

అధ్యక్ష పాలన, మత రాజ్యం ముప్పు

సందర్భం



పి.డి.టి. ఆచారి

భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాతంత్ర రిపబ్లిక్ అని రాజ్యాంగ పీఠిక చెస్తోంది. 'లౌకిక', 'సామ్యవాద' అన్న పదాలను 1976లో ఆమోదించిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా పీఠికలో పొందుపర్చారు. ఈ పదాలను చేర్చటం ద్వారా ఆరంభంలో మన రాజ్యాంగం లౌకిక రాజ్యాంగం కాదేమో అన్న చర్చకు దారితీసింది. నేడు లౌకికతత్వం అన్న పదాన్ని దూషణగా భావిస్తున్న అతి కొద్దిమంది వ్యక్తం చేసే అభిప్రాయంగా దీన్ని కొట్టిపారేయొచ్చు. రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించినప్పుడు పీఠికలో లౌకికతత్వం అన్న పదాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించకపోయినా రాజ్యాంగం దేశం ముందుంచిన ప్రాపంచిక దృక్పథం, ప్రయోగించిన భాష, అవగాహన, లౌకిక స్వభావం భారత రాజ్యాంగంలో అంతర్భాగం అని చెప్పాలి. 1950 జనవరి 26 భారతదేశాన్ని లౌకిక ప్రజాతంత్ర గణతంత్ర రాజ్యంగా ప్రకటించిన రాజ్యాంగం భారత చరిత్ర ప్రస్థానంలో ఓ చెప్పుకోదగ్గ మైలురాయి. రాజ్యాంగం ఆమోదించుకోనంత వరకూ మనుషులందరూ సమానులు కాదని, పుట్టుకను బట్టే మనుషులను చీల్చిన వారసత్వం గత మూడువేల ఏళ్ల వారసత్వం. దీన్నే సనాతన ధర్మ సాంప్రదాయం అని పిలుస్తారు. ఈ సాంప్రదాయం భారతదేశంలో అత్యంత క్రూరమైన అసమానతలకు, అణచివేతకు, అన్యాయమైన సమాజ నిర్మాణానికి పునాదులు వేసింది. విశాల జనబాహుళ్యం అంటరానివారని, సామాజికంగా నిమ్నస్థాయికి చెందినవారనీ ఈ సాంప్రదాయం చెస్తోంది. పవిత్ర గ్రంథాలుగా మనం చెప్పుకుంటున్నవి అన్ని రకాల అమానవీయ విలువలకు పట్టం కట్టాయి. ప్రపంచంలో భారతదేశంలో మాత్రమే దేవుడు మానవులంతా సమానం కాదని స్వయంగా ప్రకటిస్తాడు. అటువంటి దేశంలో ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి భావనలను అందించిన గ్రంథం భారత రాజ్యాంగం. స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే స్వతంత్ర భారత దేశం ఏ తరహా ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలనే అంశాన్ని స్వాతంత్ర్య సేనానులు లోతుగా చర్చించారు. మంత్రిమండలి ద్వారా పరిపాలన సాగించే పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే మెరుగైన సాధనం అని నమ్మారు. ప్రజలకు ప్రత్యక్షంగా ప్రాతినిధ్యం వహించే పార్లమెంటుకు జవాబుదారీగా ఉంటుందని విశ్వసించారు. పార్లమెంట్ సవరించి ఆమోదించక ముందు అమల్లో ఉన్న హిందూ చట్టాలు పూర్తి తిరోగామి దృక్పథంతో కూడినవి. పారిశ్రామిక రంగానికి సంబంధించి, కార్మిక రంగానికి సంబంధించి, ఇతర అనేక ఉత్పాదక రంగాలకు సంబంధించి పార్లమెంట్ ఆమోదించిన చట్టాలు, భారత ఆర్థిక వ్యవస్థను శిఖరాగ్రాన నిలబెట్టిన ప్రభుత్వ రంగం ఏర్పాటుకు సంబంధించిన చట్టాలు, విప్లవాలకేమీ తీసిపోవు. తొలి రోజుల్లో ఈ చట్టాలు ఆమోదించటాన్ని న్యాయస్థానాలు సవాలు చేశాయి. కానీ రాజ్యాంగ సవరణల ద్వారా ఈ సవాళ్లను పార్లమెంట్ అధిగమించింది. ప్రజాతంత్ర భారత నిర్మాణంలో భారత పార్లమెంట్ ఎదుర్కొన్న తొలితరం సవాళ్లు ఇవి.



> **దేశాన్ని నిరంకుశత్వం వైపు నడిపించటానికి రాజ్యాంగబద్ధంగానే రంగం సిద్ధం చేయవచ్చు. అంటే ఈ దేశాన్ని నిరంకుశ పాలన దిశగా నడిపించటానికి కొత్త రాజ్యాంగమూ అక్కర్లేదు. కొత్త రాజ్యాంగాన్ని తయారు చేసే రాజ్యాంగ పరిషత్తూ అక్కర్లేదు. ఉన్న రాజ్యాంగాన్ని సవరించటం ద్వారా ఈ లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న అధికరణాల్లో ఓ మోస్తరు మార్పులు చేస్తే ఈ దేశాన్ని ఇప్పటికిప్పుడు ధార్మిక రాజ్యంగా ప్రకటించేయవచ్చు. పై పరిస్థితుల్లో అంటే కేశవానంద భారతి తీర్పును కొట్టేసే మరో తీర్పు వస్తే అప్పుడు రాజ్యాంగాన్ని ఏ విధంగా కావాలంటే ఆ విధంగా మల్చుకునేందుకు కావాల్సిన పూర్తి అధికారాలు పార్లమెంట్‌కు దఖలు పడతాయి. అటువంటి పరిస్థితుల్లో పార్లమెంటే ఫలానా మతం అధికారిక మతం అని ఓ సవరణ చేసేయొచ్చు. అన్యమతస్తులకు ఉన్న ప్రాథమిక హక్కులను రద్దు చేయవచ్చు లేదా కుదించవచ్చు. అదే అసలైన సవాలు.**

తొలినాళ్లల్లో విలువైన అభిప్రాయాల వ్యక్తీకరణకు కేంద్రంగా ఉన్న పార్లమెంట్...భారత రిపబ్లిక్ మూడు దశాబ్దాలు పూర్తి చేసుకునే నాటికి ఈ లక్షణాన్ని కోల్పోయింది.

పార్లమెంటరీ పద్ధతికే మొగ్గు

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఎప్పుడైతే శక్తివంతమైన నాయకుడు అధికారానికొస్తాడో ఆయా సందర్భాల్లో పార్లమెంట్ బలహీనపడుతూ రావటం దురదృష్టకరమైన సందర్భం. శక్తివంతమైన నాయకుడికి ఎక్కడలేని ప్రాధాన్యత ఇవ్వటం అలవాటుగా మారిపోయింది. అధినేతల ముందు సాష్టాంగ ప్రమాణం చేసే వేదికగా చట్టసభలు మారిపోయాయి. 1975లో అమల్లోకి వచ్చిన అత్యవసర పరిస్థితి మన రాజకీయ వ్యవస్థ పని తీరును అర్థం చేసుకోవడానికి ఓ పెద్ద కొలమానంగా ఉపయోగపడుతుంది. రాజ్యంలో ఇమిడి ఉన్న నిరంకుశత్వ లక్షణాలను అత్యవసర పరిస్థితి తొలిసారిగా ప్రజలకు ప్రజాస్వామ్యానికి పరిచయం చేసింది. హక్కుల హననానికి పాల్పడిన రాజ్యం ముందు ప్రజల నిస్సహాయతను కూడా వెలుగులోకి తెచ్చింది. తన సొంత ప్రజలపై దాడికి రాజ్యం సిద్ధపడినప్పుడు ప్రజలను, ప్రజల హక్కులను కాపాడటంలో పార్లమెంటరీ వ్యవస్థలో ఉన్న బలహీనతలు, ఊగిసలాటను బట్టబయలు చేసింది. అధినేత తన గొంతకను మాత్రమే వినేలా పార్లమెంట్ గుంపు స్వరానికి వేదికైంది. వంద కోట్ల ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించే పార్లమెంటును కేవలం రబ్బరు స్టాంపుకు ఎలా పరిమితం చేయగలరో అత్యవసర పరిస్థితి నిరూపించింది. భారత పార్లమెంట్ ముందు నేటికీ ఈ సవాళ్లున్నాయి. ఇంకా చెప్పాలంటే అత్యవసర పరిస్థితి నాటి కంటే పదునైన సవాళ్లను పార్లమెంట్ ఎదుర్కొంటోంది. మన వ్యవస్థలో ప్రధానమంత్రికి వున్నంత నైతిక అధికారం మరెవ్వరికీ ఉండదు. సభాపక్ష నాయకుడిగా ప్రతిపక్ష నాయకులతో తన కార్యాలయంలోనే సమావేశాలు ఏర్పాటు చేయవచ్చు. అధికార పక్షానికి, ప్రతిపక్షానికి మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలను పరిష్కరించి ఏకాభిప్రాయ సాధన దిశగా చర్యలు తీసుకోవచ్చు. సంఖ్యాబలం ఉంది కాబట్టి ఏ చర్చ అయినా ఆమోదం పొందటమా లేక తిరస్కరించటమా అన్నది పాలకపక్షం చేతుల్లోనే ఉంటుంది. కాబట్టి చర్చకు అంగీకరించవచ్చు. ప్రతిష్టంభన తొలగించవచ్చు. కానీ పాలకపక్షం అందుకు సిద్ధపడకపోవటమే ఆసక్తికరమైన అంశం. భారతీయ సమాజంలో నిరంకుశత్వ పోకడలు బాహాటంగా వ్యక్తమవుతున్న తరుణంలో పౌరస్వేచ్ఛపై ఉక్కుపాదం మోపటం కార్యనిర్వాహక వర్గానికి మరింత తేలికైన పనిగా మారింది. వెరసి నిరంకుశత్వ లక్షణాలు కలిగిన వాళ్ల చేతుల్లో అధికారం కేంద్రీకృతమయ్యేందుకు మార్గం తేలికైంది.

మతఛాందసం, హక్కుల పై దాడి

గత 72 ఏళ్లుగా భారతదేశంలో జరుగుతున్న ప్రజాస్వామిక ప్రయోగాన్ని జాగ్రత్తగా గమనిస్తే రానురాను ప్రజాస్వామ్యం పల్చబడుతోందని నిర్ధారణ అవుతుంది. లౌకిక సమాజంలో లౌకిక సూత్రాల ఆధారంగానే ప్రజా సమీకరణ జరగాలి. దీనికి భిన్నంగా సాగే సమీకరణ అయినా ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమే. ఈ మధ్యకాలంలో తీవ్ర జాతీయత, మతతత్వం ఆధారంగా ప్రజా సమీరణ జరుగుతోంది. ధార్మిక భావనల్లో కూరుకుపోయిన దేశంలో మతం ఆధారంగా ప్రజలను సమీకరించట చాలా తేలికైన పని. వర్తమానంలో భారత రాజకీయాలు లౌకిక వ్యతిరేక ధోరణులను సంతరించుకుంటున్నాయి. చరిత్రలో జరిగాయని చెప్తున్న తప్పులను సరి చేయటానికి ఈ మనోభావాలు కలిగిన ఓ తరగతి ప్రజలు, వారికి దన్నుగా నిలుస్తున్న ప్రభుత్వం ఆ ప్రయత్నం చేస్తోంది. తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటాని ఓ దైవదూత ఉద్భవిస్తాడన్న నమ్మకానికి ప్రజలు రానురానూ చేరువవుతున్నారు. మెజారిటీ మతస్తులు లౌకిక భావనలకు, బహుళత్వానికి నీళ్లొదులుతున్నారు. దాని స్థానంలో ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి అన్న భావనలను ఒంట బట్టించుకుంటున్నారు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త నినాదాలు ఇస్తూ ఆ ధోరణిని మరింత ప్రేరేపించేందుకు ఉన్న ఏ చిన్న అవకాశాన్నీ జారవిడుచుకోకుండా పాలకులు ప్రయత్నిస్తున్నారు. 1950 నుండీ భారతదేశం అనుభవిస్తున్న లౌకిక ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న నిజమైన సవాలు ఇదే. బుల్డోజర్లు, తప్పుడు ఎన్‌కౌంటర్లు ప్రజాస్వామ్యానికి పునాదులైన శాసనబద్ధమైన పాలన కుప్పకూలడాన్ని సూచిస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేసే క్రూర చట్టాల కంటే కూడా ప్రమాదకర స్థాయికి బుల్డోజర్ న్యాయం చేరుకుంది.

భారతీయ సమాజం లౌకికేతర సమాజంగా మారటం అన్నది దేశం ఎదుర్కొంటున్న ముఖ్య సవాళ్లలో ఒకటి. ఈ దేశం లౌకిక దేశంగా ఉంటేనే మనుగడ సాగించగలుగుతుంది. నిజమైన లౌకికతత్వం అంటే ప్రభుత్వానికి ఏ మతమూ అధికారిక మతం కాదు. ప్రభుత్వం ఏ మతాన్నీ ప్రోత్సహించదు. మత ఛాందస రాజ్యం అంతిమంగా భారతదేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తుందన్న వాస్తవాన్ని మనం గుర్తించాలి. ఈ దేశంలో ఆరు అల్పసంఖ్యాక మతాలున్నాయి. అందులో ఓ మతాన్ని విశ్వసించే వారు కనీసం 20 కోట్లమంది ఉన్నారు. అందువలన ఈ దేశాన్ని ఏకమత ఛాందస రాజ్యంగా మార్చటం దాదాపు అసాధ్యం. ఇక రెండో కారణం మన దేశంలో ఆధిపత్య మతం ఎంత క్రూరమైనదంటే నిమ్న కులస్తులకు అధికారంలో భాగం అన్నది సాధ్యమే కాదు. అవకాశమే ఉండదు.

కేశవానంద భారతి కాపాడుతుందా?

భారత రాజ్యాంగాన్ని ఇప్పటి వరకూ 105 సార్లు సవరించారు. రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా సవరించటానికి పార్లమెంటుకు హక్కు దఖలు పర్చబడింది. ప్రాథమిక హక్కులతో సహా ఏ భాగాన్నైనా సవరించే అధికారం పార్లమెంట్కు ఉన్నదని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. మరో సందర్భంలో 1967లో గోలక్‌నాథ్ కు పంజాబ్ ప్రభుత్వానికి మధ్య జరిగిన ఓ వివాదంలో ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు లేదని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. తర్వాత కేశవానంద భారతి కేసులో ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలోని ఏ భాగాన్ని అయినా సవరించే అధికారం పార్లమెంట్‌కు ఉంటుందని అయితే రాజ్యాంగపు మౌలిక సూత్రాలను సవరించే అధికారం ఉండదని వివరణనిచ్చింది. 13 మంది న్యాయమూర్తులు ఇచ్చిన ఈ తీర్పు భారత రాజ్యాంగ సవరణ చరిత్రలో కీలకమైన తీర్పు. రాజ్యాంగ మౌలిక సూత్రాలు ఏమిటన్న విషయంలో ఇదమిద్ధంగా స్పష్టమైన జాబితా ఏమీ లేకపోయినప్పటికీ తర్వాత వచ్చిన అనేక తీర్పుల ద్వారా సుప్రీం కోర్టు ఈ జాబితాను రూపొందించింది. రాజ్యాంగపు అత్యున్నత స్థానం, శాసనబద్ధ పాలన, అధికారాల విభజన, న్యాయ సమీక్ష, సమాఖ్యతత్వం, లౌకికతత్వం, ప్రాథమిక హక్కులు, పార్లమెంటరీ వ్యవస్థ, స్వేచ్ఛగా పారదర్శకంగా జరిగే ఎన్నికలు, స్వయంప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థ, న్యాయం పొందేందుకు సమాన అవకాశాలు కల్పించటం వంటివి రాజ్యాంగ మౌలిక సూత్రాలుగా స్థిరపడిపోయాయి. అందువల్ల ఈ మౌలిక సూత్రాలను తిరగదోడటం మొదలు పెడితే ప్రజాస్వామిక భారతం ప్రమాదంలో పడుతుంది. ఈ నేపథ్యంలో కేశవానంద భారతి కేసు తీర్పు చాలా ముఖ్యమైనది.

కేశవానంద భారతి కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పార్లమెంట్ కానీ, పాలక పక్షం కానీ మన ప్రాతినిధ్య పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్థానంలో అధ్యక్ష తరహా పాలనను ప్రతిష్టింపచేయలేవు. సమాఖ్య వ్యవస్థ స్థానంలో కేంద్రీకృత వ్యవస్థను కూడా ఈ తీర్పు అనుమతించదు. లౌకిక ప్రజాతంత్ర దేశాన్ని ధార్మిక రాజ్యంగా మార్చటానికి పార్లమెంట్‌కు అధికారం లేదని ఈ తీర్పు స్పష్టం చేస్తుంది. ఒకవేళ పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీ ఉంది కాబట్టి ఈ దేశాన్ని ధార్మిక రాజ్యంగా మార్చేద్దామని పాలకపక్షం అనుకున్నా కేశవానంద భారతి తీర్పును తిరస్కరించే మరో తీర్పు రావాలి. అది కూడా కేశవానంద భారతి కేసులో నిర్ణయం తీసుకున్న సుప్రీంకోర్టు ధర్మాసనంలో 13 మంది న్యాయమూర్తులు ఉంటే ఈ తీర్పును తిరస్కరించే ధర్మాసనంలో అంతకన్నా ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలి. అయితే నేడున్న పరిస్థితుల్లో ఏదీ అసాధ్యం అనుకోవడానికి లేదు.

అసలైన సవాలు

ఒకవేళ కేశవానంద భారతి తీర్పును మరో ఉన్నత న్యాయస్థాన ధర్మాసనం కొట్టేస్తే అప్పుడు ఇష్టం వచ్చినట్లు రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంటుకు పూర్తి అధికారాలు వస్తాయి. పార్లమెంట్‌లో సంఖ్యాబలం ఉన్న ప్రభుత్వాలు ప్రస్తుత రాజ్యాంగాన్ని రూపురేఖలు కనిపించకుండా మార్చేయగలుగుతాయి. ఆ స్థాయిలో సవరించబడిన రాజ్యాంగం అధ్యక్ష తరహా పాలనకు ఆమోద ముద్ర వేయవచ్చు. సవరించబడిన రాజ్యాంగం ఆమోదిస్తే ప్రజలే నేరుగా దేశాధ్యక్షుడిని ఎన్నుకోవచ్చు. అంటే దేశాన్ని నిరంకుశత్వం వైపు నడిపించటానికి రాజ్యాంగబద్ధంగానే రంగం సిద్ధం చేయవచ్చు. అంటే ఈ దేశాన్ని నిరంకుశ పాలన దిశగా నడిపించటానికి కొత్త రాజ్యాంగమూ అక్కర్లేదు. కొత్త రాజ్యాంగాన్ని తయారు చేసే రాజ్యాంగ పరిషత్తూ అక్కర్లేదు. ఉన్న రాజ్యాంగాన్ని సవరించటం ద్వారా ఈ లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న అధికరణాల్లో ఓ మోస్తరు మార్పులు చేస్తే ఈ దేశాన్ని ఇప్పటికిప్పుడు ధార్మిక రాజ్యంగా ప్రకటించేయవచ్చు. పై పరిస్థితుల్లో అంటే కేశవానంద భారతి తీర్పును కొట్టేసే మరో తీర్పు వస్తే అప్పుడు రాజ్యాంగాన్ని ఏ విధంగా కావాలంటే ఆ విధంగా మల్చుకునేందుకు కావాల్సిన పూర్తి అధికారాలు పార్లమెంట్‌కు దఖలు పడతాయి. అటువంటి పరిస్థితుల్లో పార్లమెంటే ఫలానా మతం అధికారిక మతం అని ఓ సవరణ చేసేయొచ్చు. అన్యమతస్తులకు ఉన్న ప్రాథమిక హక్కులను రద్దు చేయవచ్చు లేదా కుదించవచ్చు. అదే అసలైన సవాలు.

(పుచ్చలపల్లి సుందరయ్య 38వ స్మారకోపన్యాసం సంక్షిప్తంగా)
(వక్త లోక్‌సభ పూర్వ సెక్రెటరీ జనరల్)

కవిత్వం

చెల్లని బతుకు

ప్రజాస్వామ్యంలో సామాన్యుడి
బతుకు చెల్లని నోటయింది
మండే ఎండలో చెమట చిందుతూ
వారాంతాన ఇచ్చి పెద్ద నోటు చెల్లదని
ఏలే వాళ్ళు ఇచ్చిన తాకీదు చూసి

"ఈ వారానికి నేనెట్టా బతికేదీ
నా వాళ్ళ కడుపులనెలా ఓదార్చేది
పని వదిలి నోటెలా మార్చేది
"రద్దన్న పెద్దన్నకేం తెలుసు" చీమ బాధ

చెవుల్లో సీసాలు పోసుకున్న తరువాత
ప్రజాస్వామ్యానికేసిన ముసుగు తెరల్లో
చేరాక
కళ్ళు మూసుకున్న పిల్లులై కూచున్నాక
ప్రజల ఘోషేమిటో పాలక మాటేమిటో
వారి ఆదేశాల కత్తులపై నడకేమిటో
తెలిసేదెలా?

ఓటు నాడు నోటు మాట తప్ప
నోరెత్తనివ్వని జనాన్ని నిలిపి నపుడు
రాజ్యాంగంలో రాసుకున్న
ప్రజాస్వామ్యం శవమైంది
ఇప్పుడు జనం ఘోషకూ పాలక భాషకూ
బంధం తెగి ప్రజలది చెల్లని బతుకైంది
తెగిన బంధం కుట్టేదారం పట్టనంత
వరకూ
కొత్తగా హత్యకు గురయ్యే నోట్లేమి
ఉంటాయి?

- ఉన్నం వెంకటేశ్వర్లు,
సెల్ : 8790068814

సెటైర్

బెత్తం

ఇక మళ్ళీ బడులు తెరిచే సమయమొస్తోంది. మా రోజుల్లో....బడి అంటే బెత్తం, బెత్తం అంటే బడి గుర్తొచ్చేది. బడిలో టీచరంటే చేతిలో బెత్తం లేకుండా ఊహించలేక పోయేవారం. తప్పు చేసినా, కరెక్టు చేయకపోయినా ఈ బెత్తం తన పని తను చేసేది.

బడిలో బెత్తం తెమ్మని ఎవరో ఒకరిని పంపేవారు. ఇదే సందని బయట ఉండే చెట్టెక్కి ఓ కొమ్మను తుంచి ఆకులు, రెమ్మలు తీసేసి బెత్తం తెచ్చి సారుకిస్తే ఆయన ... 'ఏదిరా ఎలాగుందో చెప్పు!' అని ఆ బెత్తం తెచ్చినోడి మీదనే మొదటి ప్రయోగం చేసేవాడు. అలా చెప్పుకుంటూ పోతే బెత్తం గురించి చాలానే ఉంటుంది.

ఇక ఇంట్లో అయితే ఏది పడితే అది బెత్తం లాగే పని చేస్తుంటుంది. చిన్నప్పుడు ఎన్ని బెత్తం దెబ్బలు తింటే అంత బాగుపడతారని కొందరిని చూపించి చెప్పేవారు పెద్దలు.

నిజంగా దాని పని కొట్టడం కాదు, భయపెట్టడం. ఎప్పుడో అవసరమొచ్చి ఆ బెత్తంతో క్లాసులో ఒకరిని కొడితే చాలు అందరి మెదడుల్లో అది రికార్డయిపోయి ఉండేది. అది ఎక్కడో మూలకు పెట్టి చెబితే ఒకలాగ, చేతిలో పట్టుకుని చెబితే ఒకలాగ ఉండేది. తరగతి గదిలో ఒకరకమైన క్రమశిక్షణను తెచ్చేది ఆ బెత్తం. కొందరు అయ్యవార్లుండేవారు! చేతిలో ఎప్పుడూ బెత్తం ఉండేది కాని దాన్ని ఎప్పుడూ వాడేవారు కారు. కోపమొస్తే చెవి పిండేవారు.

ఇక సర్కారు బడులతో పాటు ప్రయివేటు బడులు ఎప్పుడొచ్చాయో అప్పుడు ఈ బెత్తం గురించిన అవగాహన చాలా మందికి పోయింది. ఆ ప్రయివేటు కాన్వెంటుల్లో, బడుల్లో పిల్లల్ని కొట్టకూడదు. కొడితే నేరం. అప్పుడప్పుడూ అక్కడక్కడా కొడతారు కాని అలాంటి కేసులు చాలా తక్కువ. బడిలో తెలుగు మాట్లాడినందుకు కొట్టిన టీచర్ని కూడా మనం చూశాం. బడిలో తెలుగు మాట్లాడొద్దు అని రాసిన బడులనూ చూశాం.

అప్పుడెప్పుడో ఇంగ్లీషోడు దేశం వదిలి పోయేదాకా పోరాడాం. ఇప్పుడు ఈ కొత్త ఇంగ్లీషోడు చెప్పకుండానే అన్నీ చేసేస్తున్నాడని చూసేవారికి తెలిసిపోతుంది. వాడి డాలర్ ఇప్పుడు అంత విలువైనది. అది బెత్తం పట్టుకొని ప్రపంచాన్నే శాసిస్తోంది మరి. వాడు చెర్నాకోలా లాంటి బెత్తాన్ని పట్టుకొని ప్రపంచమంతా తిరుగుతాడు. వాడు ఎక్కడ యుద్ధం చేయమంటే అక్కడ చేయాలి. ఎలా చేయించాలో కూడా వాడికి బాగా తెలుసు. ఎలాంటి ఆయుధాలు వాడమంటే అవి వాడాలి. వాటివల్ల వచ్చే కాలుష్యం గురించి మాట్లాడడు వాడు. బెత్తం పట్టుకొని 'కాలుష్యం... కాలుష్యం...' అనుకుంటూ దునియా మొత్తం చక్కర్లు కొడుతుంటాడు. అన్నీ తన వ్యాపారానికే వాడుతుంటాడు. అయినా వాడి బ్యాంకులు దివాలా తీస్తుంటాయి. వాటిపైన వాడి బెత్తం పనిచేయదు మరి.

బెత్తం మనుషులకేనా వాడేది అంటే అదేం కాదు. గుర్రాలకు, ఎద్దులకు ఇంకా మనుషులు పెంచుకునే జంతువులన్నిటికీ వాడతారు. అయితే ఒక్కోదానికీ ఒక్కో పేరుంటుంది.

పులులు సింహాలకు కూడా బెత్తం వాడతారని తెలుసు కదా! అయితే అవి కరెంటు బెత్తాలు. షాక్ కొడతాయి. వాటి చిన్నప్పటినుండి దాంతో భయపెడతారు కాబట్టి పెద్దగైనా కూడా కరెంటు బెత్తమంటే హడల్ వాటికి. అది చూపిస్తే బోనులో నుండి రావలసిందే, లోనికి పోవలసిందే. అంతంత క్రూర జంతువులను ఒక్క కరెంటు బెత్తంతో ఆడించే రింగ్ మాస్టర్లని చూస్తే మనకు ఆశ్చర్యం వేస్తుంది. ఒక్కోసారి దానిలో కరెంటు లేకపోయినా కూడా ఏనుగుకు కట్టిన తాడు లాగా పనిచేస్తాయవి.

నిజం చెప్పుకోవాలంటే సురుకు తగిలించడం ఈ బెత్తం ముఖ్య ఉద్దేశ్యం. కొట్టినప్పుడు తగిలే సురుకు... పైన చెప్పుకొన్నట్టు మెదడులో రికార్డయిపోయి ఉంటుంది. ఈత చెట్టు, కానుగ కొమ్మల లాంటి కొన్ని బెత్తాలు గాలిలో ఊపుతుంటేనే అవి చేసే సౌండు చాలు మాట వినడానికి. ఆ బెత్తం రూపాలు మారుతుంటుందని పెద్దగయ్యాక మనకు తెలుస్తుంది.

ఎన్నికలప్పుడు ప్రజల చేతిలో ఉండే బెత్తమే ఓటు అని మనం తెలుసుకోవాలి. ముఖ్యంగా రాజకీయ నాయకులు. డబ్బులు పడేస్తే ఓటేస్తారులే అనుకుంటే పొరబాటే. ఒక్కోసారి రెండువైపులా డబ్బులిచ్చి మభ్యపెట్టినా అంతకు ముందు ప్రభుత్వాలు చేసిన పనులను ప్రజలు బాగా గుర్తు పెట్టుకుంటారు.

పెరిగిన ధరలను, రైతులు పడ్డ బాధలను, రకరకాల రూపాల్లో వేస్తున్న పన్నులను వాళ్ళు బాగా యాదుంచుకుంటారు. ఎప్పుడు ఎక్కడ సురుకు తగిలించాలో వాళ్ళకు బాగా తెలుసు. బెత్తంతో ఎప్పుడు శబ్దం చేయాలో, ఎప్పుడు నిజంగా కొట్టాలో ఎరిగినోళ్ళు వాళ్ళు.

జీతాలు, పెన్షన్లు ఊరకే ఇచ్చేవి కాదు. అవి మా హక్కులని కార్మికులు ఎప్పుడూ చెబుతుంటారు. లక్షల కోట్ల రూపాయలు ఒకరిద్దరికే కట్టబెట్టి మరీ వారి బెత్తం కింద జీ హుజూర్ అని పని చేసి 'మంచి బాలుడు' అని పేరు తెచ్చుకోవడానికి తహతహలాడే నాయకులను చూశాం. ఇది ప్రపంచమంతా జరిగేదే.

ఇప్పుడు ఫ్రాన్స్‌లో కార్మికులు పెన్షన్ కోసం బెత్తాలు పట్టుకొని వీధికెక్కారు. కార్మికులు, ఉద్యోగుల పనైపోయింది, వాళ్ళ కోరలు పీకేశాం...అని సంకలు గుద్దుకునే వాళ్ళకు ఇలాంటి సమ్మెలు, మన రైతులు చేసిన సమ్మెలు కూడా బెత్తంతో చేసే శబ్దాల లాంటివేనని గుర్తు చేయాలి. అసలైన దెబ్బ కొట్టినప్పుడు ఆ బెత్తం సురుకు తెలుస్తుంది. అప్పుడు వీపంతా వ్యాజిలైన్లు, నవనీతాలు పట్టించుకున్నా ఫలితముండదు. బెత్తం దెబ్బ అంటే ఏమిటో అప్పుడు తెలుస్తుంది.

- జంధ్యాల రఘుబాబు,
సెల్ : 9849753298

జనవాక్యం

'ప్లాస్టిక్' అందంతో ప్రమాదం!

ఈ మధ్యకాలంలో మున్ముందు ఎంతో బంగారు భవిష్యత్ గల సెలబ్రిటీస్, నటులు నటిమణులు పలువురు ఫ్యాట్ లాస్ సర్జరీతో ప్రాణాలు కోల్పోతుండటం అనేది అత్యంత విషాదకరమైన విషయం. అయితే ఈ లేజర్, ప్లాస్టిక్ సర్జరీలు వంటివి చేయించుకోవడం అనేది తప్పనిసరి పరిస్థితుల్లో ఆరోగ్యం కోసం అయితే పర్వాలేదు కాని అందం కోసం, ముఖ కవళికలు మార్చుకునేందుకు, తమ బరువు తగ్గించుకునేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ ఇలా సర్జరీల కోసం అర్రులు చాచడం ఏ మాత్రం ఆరోగ్యకరమైన లక్షణం కాదు. పైగా కోరి కోరి సమస్యను కొనితెచ్చుకోవడం కిందకే వస్తుంది తప్ప మరేమి కాదు. గతంలో ఇలాగే తెర మీద సన్నగా కనపడేందుకు లైపోసక్షన్ చేయించుకున్న సినీనటులను మొదలుకొని సామాన్యుల వరకు ఇలాంటి సర్జరీల తోనే విలువైన ప్రాణాలు కోల్పోవడం చూస్తూనే వున్నాం. అంతేగాకుండా వెటరన్ బాలీవుడ్ హీరోయిన్లు జూహీ చావ్లా, రాఖీ సావంత్ వంటి వారు సైతం ఈ ప్లాస్టిక్ సర్జరీ మూలాన తమ సహజ సౌందర్యాన్ని కోల్పోయిన దయనీయస్థితిని వారు ఎదుర్కొనాల్సి వచ్చింది. అదేవిధంగా మంచి ఆహారపు అలవాట్లు, వర్కౌట్లతోనో వన్నె తెచ్చుకొని అందంగా కనిపించేందుకు ప్రయత్నించవచ్చు. అంతేగాని ఇలా అశాస్త్రీయమైన, అనారోగ్యకర రీతిలో తమ అందాన్ని మెరుగు పరుచుకోవడానికి ఇలా ప్లాస్టిక్, లేజర్ సర్జరీల బాట పట్టడం అత్యంత ప్రమాదకరమైన అంశం. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందలా పరిణమిస్తున్న ఈ ప్లాస్టిక్, లేజర్ సర్జరీల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ వాటి జోలికి వెళ్లకపోవడం అనేది ఇంటికి, వంటికి మంచిది.

- బుగ్గన మధుసూదనరెడ్డి,
సెల్ : 9000369660.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

పోలవరం టూ అమరావతి పాదయాత్ర : రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పోలవరం టూ అమరావతి పాదయాత్ర చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. పోలవరం నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కూడా కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 28న సిపిఎం నాయకత్వంతో చర్చించి తేదీని ప్రకటించాలని నిర్ణయం తీసుకుంది. విజయవాడ దాసరి భవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుధవారం కె శివారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ పాల్గొని జాతీయ రాజకీయ పరిణామాలను వివరించారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలను, భవిష్యత్తు కర్తవ్యాలను రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వివరించారు. అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాలు చేపట్టిన ఉద్యమానికి సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను నిరసిస్తూ రాష్ట్ర ఎంపిలను కలిసి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, వెలుగొండ ప్రాజెక్టుల సాధనకై ఆయా ప్రాంతాల్లో సదస్సులు, పాదయాత్రలు చేయాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చిందన్నారు.

బిజెపి ప్రభుత్వ తిరోగమన నిర్ణయాలను సమీక్షిస్తాం

- కర్ణాటక మంత్రి ప్రియాంక ఖర్గే

బెంగళూరు : పాఠ్య పుస్తకాల్లో మార్పులతో సహా గత బిజెపి ప్రభుత్వం తీసుకున్న అన్ని తిరోగమన నిర్ణయాలను సమీక్షిస్తామని కర్ణాటకలో నూతనంగా కొలువుతీరిన కర్ణాటకలో నూతనంగా కొలువుతీరిన కాంగ్రెస్ మంత్రి ప్రియాంక ఖర్గే బుధవారం తెలిపారు. మత మార్పిడి నిరోధక చట్టం, గో హత్య నిరోధక చట్టంతో సహా బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన అన్ని చట్టాలను కాంగ్రెస్ సమీక్షిస్తుందని చెప్పారు. కర్ణాటకలో హిజాబ్ వివాదంపై కూడా మంత్రి స్పందించారు. హిజాబ్ సమస్యను చట్టపరంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శ్రేయస్సు, రాష్ట్ర ప్రజల ప్రయోజ నాలు కాపాడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి చెప్పారు.

మెటాకు 130 కోట్ల డాలర్ల జరిమానా

లండన్: వినియోగదారుల వ్యక్తిగత డేటాను అమెరికాకు బదిలీ చేసినందుకు ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాకు 130 కోట్ల డాలర్ల జరిమానా విధించింది. చట్ట ప్రకారం ఇయు దేశాల్లోని వినియోగదారుల సమాచారాన్ని యూరోపియన్ యూనియన్‌లోనే ఉంచాలి. ఈ నియమాన్ని మెటా ఉల్లంఘించినందుకు ఈ జరిమానా విధించింది. వ్యక్తిగత గోప్యతకు సంబంధించి యూరోపియన్ యూనియన్ విధించిన అతి పెద్ద జరిమానా ఇదే. ఇలా అయితే ఐరోపాలో వినియోగదారులకు తమ సేవలు నిలిపేస్తామని మెటా బెదిరించింది. అయినా ఇయు లెక్కచేయలేదు.

చైనా రాయబారిగా సీ ఫెంగ్

బీజింగ్: చైనా పట్ల అమెరికా శత్రుపూరిత వైఖరి తీసుకున్న నేపథ్యంలో అమెరికాలో తన కొత్త రాయబారిగా సీ ఫెంగ్‌ను చైనా నియమించింది. సీ ఫెంగ్ గతంలో చైనా విదేశాంగ శాఖ ఉప మంత్రిగా పనిచేశారు. దశాబ్దాలుగా ఈ రంగంలో అపారమైన అనుభవం కలిగిన నిపుణుడిగా కూడా ఆయన పేరొందారు. ప్రస్తుతం పెళుసుగా ఉన్న చైనా-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచేందుకు సీ ఫెంగ్ నియామకం తోడ్పడుతుందని పలువురు నిపుణులు భావిస్తున్నారు. సీ ఫెంగ్ ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ, చైనా ప్రజల ప్రతినిధిగా, దేశ ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేస్తానని చెప్పారు. చైనా, అమెరికా సంబంధాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న స్థితిలో ప్రపంచ ప్రజల ఉమ్మడి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సున్నితమైన, ముఖ్యమైన సమస్యలను దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు తన వంతు కృషి చేస్తానని సీ ఫెంగ్ చెప్పారు.

న్యాయమైన బహుళ ధ్రువ ప్రపంచం సాధ్యమే: పుతిన్

మాస్కో : దోపిడీపై ఆధారపడిన నయావలసవాదానికి కాలం చెల్లిందని, న్యాయమైన బహుళ ధ్రువ ప్రపంచం సాధ్యమేనని రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ ఉద్ఘాటించారు. రష్యా, దాని అంతర్జాతీయ భాగస్వాములు కలసి ఈ లక్ష్య సాధనకు కృషి చేస్తాయని అన్నారు. ఉమ్మడి బెదిరింపులు, సవాళ్లను ఎదుర్కోడానికి భావ సారూప్యత కలిగిన అన్ని దేశాలతో సహకరించడానికి రష్యా సిద్ధంగా ఉందన్నారు. భద్రతా సమస్యలపై బుధవారం నాడిక్కడ జరిగిన 11వ అంతర్జాతీయ ఉన్నత ప్రతినిధుల సదస్సునుద్దేశించి పుతిన్ వీడియో ప్రసంగం చేస్తూ,' మనందరం కలిసి మరింత న్యాయమైన బహుళ ధ్రువ ప్రపంచాన్ని ఏర్పరచుకుందాం. ప్రపంచ వనరుల లూటీకి దోహదం చేస్తున్న నయా వలసవాద వ్యవస్థను అంతమొందిద్దాం' అని అన్నారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల మధ్య చారిత్రాత్మకమైన మైత్రి, సహకారం ఎంతో విలువైనది. దీనిని మరింత బలోపేతం చేద్దాం' అని ఆయన అన్నారు. అంతర్జాతీయ అశాంతికి, అస్థిరతకు అమెరికా విధానాలే కారణమని పుతిన్ దుయ్యబట్టారు. రష్యా సారథ్యంలో జరిగిన ఈ భద్రతా సదస్సుకు వివిధ దేశాల నుంచి వంద మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారు.

కేరళలో క్షీరవిప్లవం

- దేశంలోనే అత్యంత నాణ్యమైన పాలుగా 'మిల్మా' ఘనత
- కేంద్ర పశుసంవర్ధక, డైరీ శాఖ పరీక్షలో వెల్లడి
- ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ చొరవతో ప్రగతిపథాన పాడి, పౌల్ట్రీ రంగాలు

తిరువనంతపురం : కేరళలో పాడి, పౌల్ట్రీ పరిశ్రమలు ప్రగతిపథాన దూసుకెళ్తున్నాయి. సహకార రంగానికి మారుమేరుగా బాసిల్లే కేరళలో పాడిపరిశ్రమలోనూ బలోపేతమైన సహకార రంగంతో క్షీరవిప్లవం నడుస్తోంది. నాణ్యమైన పాలు, నాణ్యమైన కోడి మాంసం, కోడి గ్రుడ్లు ఉత్పత్తిదారుగా కేరళ దేశానికే మకుటాయమానంగా నిలుస్తోంది. వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాలతో కేరళ పశుసంవర్ధక, డైరీ రంగాలు దేశానికే ఆదర్శనీయమైన రీతిలో అభివృద్ధి సాధిస్తున్నాయి. కేరళ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (మిల్మా) కింద పనిచేస్తున్న మలబార్ ప్రాంతీయ సహకార పాల ఉత్పత్తిదారుల సంఘం (ఎంఆర్‌సిఎంయు) సేకరిస్తున్న పాలు దేశంలోనే అత్యంత నాణ్యమైన పాలుగా కేంద్ర పశుసంవర్ధక, డైరీ శాఖ ఇటీవల విడుదల చేసిన నివేదికలో పేర్కొన్నారు. ఇది వామపక్ష ప్రభుత్వ సహకారంతో మలబార్ పాడి పరిశ్రమ రైతులు సాధించిన విజయమని మిల్మా ఛైర్మన్ కెఎస్ మణి హర్షం వ్యక్తం చేశారు. 2022-23లో మలబార్ పాడి రైతులకు పాల సేకరణ కింద రూ.1041.47 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. అలాగే పాడి రైతుల సంక్షేమం కోసం రూ.7.7 కోట్లతో సంక్షేమ నిధి కూడా మిల్మా ఏర్పాటు చేసిందన్నారు. దాణా రాయితీ కింద మరో రూ.7.65 కోట్లు రైతులకు అందజేసిందని తెలిపారు. దీంతో పాటు పాడి రైతులను ప్రోత్సహించేందుకు అదనపు పాల ధర కింద రూ.29.16 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. అలాగే పాడి రైతుల ఆరోగ్యం కోసం గ్రూపు ఇన్సూరెన్స్‌గా రూ.15.01 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.

ఎంబిఆర్‌టి పరీక్షలో 204 నిమిషాలు

పాల నాణ్యత కోసం మిథైలీన్ బ్లూ డై రిడక్షన్ టెస్ట్ (ఎంబిఆర్‌టి) పరీక్ష నిర్వహిస్తారు. నమూనాగా తీసుకున్న పాలలో మిథైలీన్ నీలి రంగు కలుపుతారు. పాలలో ఆ రంగు ఎంత ఎక్కువ సమయం రంగు వెలిసిపోకుండా ఉంటే పాలు అంత నాణ్యమైనవిగా పరిగణిస్తారు. ఈ పరీక్షలో మిల్మా పాలు 204 నిమిషాలు రంగు వెలిసిపోకుండా ఉన్నాయి. దేశంలో ఇతర అన్ని ప్రాంతాల్లో సేకరించిన పాలు కంటే ఇదే అత్యధికం. అంటే అత్యంత నాణ్యమైనవని కేంద్ర ప్రభుత్వమే నిర్ధారించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎంబిఆర్‌టి పరీక్షలో 236 నిమిషాలను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంటున్నట్లు మిల్మా ఛైర్మన్ మణి చెప్పారు. ఎంబిఆర్‌టి పరీక్షలో కేరళ తర్వాత స్థానాల్లో కర్ణాటక (190 నిమిషాలు), పంజాబ్ (180 నిమిషాలు) పాలు నిలిచాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సేకరిస్తున్న పాల నాణ్యత 30 నిమిషాల వద్దే ఆగిపోయింది.

దీంతో పాటు పాడి పరిశ్రమ ఆధునీకరణలోనూ ప్రత్యేకించి ప్యాకేజీ, డిజిటలీకరణ విషయాల్లో కేరళ ఘనసీయమైన ప్రగతి సాధిస్తోంది. కేరళ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'క్షీరశ్రీ' వెబ్ పోర్టల్‌కు 2022లో కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా - 2022 సిల్వర్ మెడల్ అవార్డుతో సత్కరించింది. మిల్మా ఉత్పత్తులన్నిటికీ ఏకీకృత ప్యాకేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చి పాల ఉత్పత్తుల్లో నకిలీకి తావు లేకుండా చేశారు. పౌల్ట్రీ రంగంలోనూ కేరళ అధునాతన విధానాలతో ముందుకెళ్తోంది. చికెన్ ఫింగర్, చికెన్ బర్గర్ ప్యాటీ, చికెన్ నగెట్స్ వంటి మాంసం ఉత్పత్తులకు వేల్యూ యాడెడ్ ప్లాంటు నెలకొల్పి పౌల్ట్రీ రైతులకు ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేయూతనందిస్తోంది. గొర్రెలు, ఇతర పశు సంపద పరిరక్షణ కోసం అత్యాధునిక మొబైల్ వెటర్నరీ క్లినిక్‌ల ద్వారా సేవలందిస్తోంది. 'గోవర్ధిని' పథకం కింద 42,747 దూడలకు శాస్త్రీయ చికిత్సలు అందించారు. లంపీ చర్మవ్యాధి రాకుండా 9,14,871 పశువులకు టీకాలు వేశారు. కేరళ చికెన్ కూడా అత్యంత నాణ్యమైన చికెన్‌గా వివిధ సంస్థలు ధ్రువీకరించాయి. ప్రతి రోజు ఔట్‌లెట్ల ద్వారా నాణ్యమైన 24 వేల కిలోల చికెన్ అమ్మకం జరుగుతోంది. కేరళ ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (కెఇపిసిఐ) సహకారంతో అమల్జేస్తున్న 'ఆశ్రయ' పథకం కింద వితంతువులకు ఆర్థిక చేయూతనందించి పాడి పరిశ్రమలో ఉపాధి కల్పిస్తున్నారు. అలాగే షెడ్యూలు తెగలకు చెందిన లబ్దిదారులకు 100 చొప్పున కోళ్లు, వాటికి సరిపడా దాణా అందించి బడుగు జీవులకు వామపక్ష ప్రభుత్వం మెరుగైన జీవనాన్ని అందిస్తోంది. 'వనితా మిత్రం' అనే మరో పథకం కింద 'కుడుంబశ్రీ' సభ్యులకు, వారి పిల్లలకు పౌల్ట్రీ రంగంలో శిక్షణ అందిస్తున్నారు. మేకల శాటిలైట్ పథకం కింద 700 యూనిట్లు నెలకొల్పారు. వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వ ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలలో ఇటు పాడి పరిశ్రమలోనూ అటు అనుబంధ పౌల్ట్రీ, పశుపోషణ రంగాల్లోనూ కేరళ ముందడుగేస్తోంది.

అంబేడ్కర్ ఫిలాసఫీపై యూజి కోర్సు తొలగింపునకు సిఫారసు

- డియూ ప్రతిపాదన వివాదాస్పదం
- సంబంధిత విభాగం, విద్యావేత్తల నుంచి విమర్శలు

న్యూఢిల్లీ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేడ్కర్ ఫిలాసఫీపై అండర్ గ్రాడ్యుయేట్(యూజీ) కోర్సును తొలగించాలన్న ఢిల్లీ యూనివర్సిటీ (డీయూ) ప్రతిపాదన వివాదాస్పదమవుతున్నది. డీయూ స్టాండింగ్ కమిటీ చేసిన ఈ ప్రతిపాదనపై యూనివర్సిటీ ఫిలాసఫి డిపార్ట్‌మెంట్ నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ కోర్సును అలాగే ఉంచాలని సదరు విభాగం డీయూ వైస్ ఛాన్సలర్‌ను కోరింది. ఈ విషయంలో ఇటు దేశంలోని విద్యావేత్తలు, నిపుణుల నుంచి సైతం వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. అంబేడ్కర్ మహనీయుడి తత్వశాస్త్రంపై యూజీ కోర్సును తొలగించకూడదనీ, దానిని భావి తరాలకు అందేలా చూడాల్సిన బాధ్యత విద్యా సంస్థలపై ఉన్నదని తెలిపారు. అయితే, ఈ విషయంలో తుది నిర్ణయాన్ని మాత్రం ఇంకా తీసుకోలేదని స్టాండింగ్ కమిటీ సభ్యుడొకరు వెల్లడించారు. అకడమిక్ కౌన్సిల్‌కే ఆ నిర్ణయాన్ని తీసుకునే అధికారం ఉంటుందని చెప్పారు.

'షెల్'కు వ్యతిరేకంగా లండన్‌లో నిరసనల హోరు

లండన్: శిలాజ ఇంధన దిగ్గజం 'షెల్' వార్షిక సర్వసభ్య సమావేశాన్ని లక్ష్యంగా చేసుకుని బ్రిటన్‌లో పెద్దయెత్తున నిరసనలకు దిగారు. బ్రిటన్‌లో ఒకవైపు లక్షలాది మంది పేదరికం, వాతావరణ సంక్షోభంతో నానా అవస్థలు పడుతుంటే, మరో వైపు షెల్ కంపెనీ రికార్డు స్థాయిలో లాభాలు ఆర్జిస్తోందని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాజ రహిత ఇంధనం, ఎక్స్‌టెన్షన్ రెబిలియన్ (ఎక్స్‌ఆర్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన ర్యాలీలో 'షెల్ హెల్‌కు వెళ్లు, తిరిగి రావద్దు' అంటూ నినదించారు. నిరసనకారుల ఆందోళనతో తూర్పు లండన్‌లో షెల్ వార్షిక సమావేశం దాదాపు గంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఇల్లును గుల్ల చేయడమే గాక ప్రజల ఉపాధిని, జీవితాలను నాశనం చేసే షెల్‌ను మూసివేయాలి అని ఓ నిరసనకారుడు సమావేశ మందిరంలోకి వెళ్లి నినదించాడు. షెల్ కంపెనీ ఛైర్మన్ సర్ ఆండ్రూ మెకంజీ ఆ నిరసనకారుడిని ఉద్దేశించి మీ డిమాండ్ విన్నాం . ఇక మీరు వెళ్ళొచ్చు అని అన్నారు. సమావేశ స్థలికి వెలుపల షెల్‌కు వ్యతిరేకంగా బ్యానర్లు పట్టుకుని, పాటలు పాడుతూ, నృత్య రూపకాలను ప్రదర్శించారు. షెల్ కంపెనీ పుణ్యమాని తాము నరకానికి చేరువవుతున్నామని అన్నారు. ఇంతలోనే భద్రతాదళాలు వచ్చి నిరసనకారులను చెదరగొట్టేందుకు బాష్ప వాయువును ప్రయోగిం చారు.

కొంత మందిని బలవంతంగా లాక్కెళ్లి పోలీసుల వాహన మెక్కించారు. పీపుల్స్ హెల్త్ ట్రిబ్యునల్‌కు చెందిన ఒక కార్యకర్త మాట్లాడుతూ, 'షెల్ అనేది ప్రపం చ వ్యాపితంగా మానవ హక్కుల ను, పర్యావరణ చట్టాలను కాలరాసే సంస్థ అని విమర్శించారు.

ఆర్డినెన్స్‌ని వెనక్కి తీసుకోవాలి

ఢిల్లీలో వామపక్షాలు ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజలు చేత ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నియంతృత్వ ఆర్డినెన్స్‌ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెఎం తివారీ డిమాండ్ చేశారు. ఢిల్లీలోని నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ప్రభుత్వం పరిపాలనా సేవలు, శాసన, కార్యనిర్వాహక అధికారాలను కలిగి ఉందని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ బుధవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్), ఆర్‌ఎస్‌పి, ఫార్వర్డ్ బ్లాక్, సిజిపిఐ ఢిల్లీ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. మహిళలు సహా వందలాది మంది ప్రజలు ఆందోళనలో పాల్గొన్నారు. హోం మంత్రిత్వ శాఖ వైపు కవాతు చేయకుండా నిరోధించడానికి ఢిల్లీ పోలీసులు అన్ని వైపుల నుండి బారికేడ్లు వేశారు. నిరసనకారులను ఉద్దేశించి కెఎం తివారీ మాట్లాడుతూ పదే పదే ఎన్నికల పరాజయాలు ఎదురైనప్పటికీ లెఫ్టినెంట్ గవర్నర్ తో ఢిల్లీని పాలించే మోడీ ప్రభుత్వం తాజా చర్యను ఖండించారు. ఈ నిరంకుశ, నియంతృత్వ పాలనను అంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ 'సహకార సమాఖ్య నిర్మాణం'పై ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి చర్యలు, విరుద్ధమైన ప్రవర్తనను కూడా బహిర్గతం చేశారు. వామపక్షాలన్నీ ఈ ఆర్డినెన్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. ఈ ఆర్డినెన్స్ ఢిల్లీ ప్రజల హక్కులపై దాడి చేయడమేనని సిపిఐ ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ దినేష్ వర్షణ్యే అన్నారు.

కేరళ 'మధ్యాహ్న భోజనం'పై కేంద్రం రంధ్రాన్వేషణ

న్యూఢిల్లీ : కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంపై సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ విషం చిమ్మడం కేంద్రానికి అలవాటుగా మారింది. కేరళ ప్రభుత్వం చెబుతున్న వాస్తవాలు బీజేపీ నాయకత్వానికి ఎంత మాత్రం రుచించడం లేదు. ప్రతి విషయంలోనూ తలదూర్చుతూ రంధ్రాన్వేషణ చేయడమే పనిగా పెట్టుకుంది. 2022-23లో రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులలో 99 శాతం మందికి మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించామంటూ కేరళ ప్రభుత్వం చెబుతున్న వాస్తవాలను కేంద్రం జీర్ణించుకోలేకపోతోంది. అందుకే అందులో నిజానిజాలు తెలుసుకునేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో కేంద్ర విద్యా శాఖ, కేరళ ప్రభుత్వ అధికారులు సభ్యులుగా ఉంటారు. పీఎం పోషణ్ యోజనకు సంబంధించి మంగళవారం కార్యక్రమాల అనుమతి బోర్డు (పీఏబీ) జరిపిన సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది.

రాష్ట్రంలోని 99 శాతం మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్నామంటూ కేరళ ప్రభుత్వం చేసిన 'అసంభవమైన' ప్రకటనను పరిశీలించాలని కేంద్రం నిర్ణయించిందని విద్యా శాఖ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

మహిళ మహా పంచాయతీకి మద్దతు కూడగడుతున్న రెజ్లర్లు

- కొనసాగిన రెజ్లర్ల ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవం రోజున (ఈనెల 28న) తలపెట్టిన మహిళ మహా పంచాయతీకి మద్దతు కూడగడుతున్నారు. అందుకు కోసం వివిధ ప్రాంతాల్లో రెజ్లర్లు పర్యటిస్తున్నారు. అక్కడి ప్రజలతో మాట్లాడి తమ పోరాటంలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అగ్రశ్రేణి రెజ్లర్లు చేస్తున్న ఆందోళన బుధవారం కూడా కొనసాగింది. ఈ ఆందోళన 31 రోజులు పూర్తి చేసుకుంది. మరోవైపు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, ప్రపంచంలో వివిధ దేశాల్లో రెజ్లర్లకు మద్దతు ఆందోళనలు జరుగుతున్నాయి. మే 28న ఉదయం 11 గంటల నుంచి కొత్త పార్ల మెంట్ వద్ద కిసాన్ మహాపంచాయత్ నిర్వహించనున్నామని రెజ్లర్లు తెలిపారు. దీనికోసం ప్రజల మద్దతును క్రీడాకారులు సమీకరిస్తున్నారు. ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్ బుధవారం హిసార్, ఫతేహాబాద్ చేరుకున్నారు. మద్దతు కూడగడుతున్నారు. గురువారం ఖత్కర్ టోల్ జింద్‌లో మహాపంచాయత్‌లో మహిళా రెజ్లర్ వినేష్ ఫోగట్, బజరంగ్ పునియాలు పాల్గొనున్నారు.

ఢిల్లీ పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేయడం లేదు: సాక్షి మాలిక్

ఈ సందర్భంగా సాక్షి మాలిక్ మాట్లాడుతూ.. నిందితుడిపై ఇప్పటికే 40 సీరియస్ కేసులు నమోదై, హత్య చేసినట్లు బహిరంగంగా ఒప్పుకున్న నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. బ్రిజ్ భూషణ్ సింగ్ సాధారణ వ్యక్తి అయితే, ఆయన ఈపాటికి కటకటాల వెనక్కి వెళ్లేవాడని అన్నారు. కానీ అధికార పార్టీకి చెందిన బలమైన ఎంపి కావడం వల్లే ఆయనకు ఫ్రీ హ్యాండ్ ఇస్తున్నారని విమర్శించారు. నిందితుడు బహిరంగంగా మీడియాలో ఇంటర్వ్యూలు ఇస్తూ దేశ పుత్రికల పరువు తీస్తున్నాడని, ఢిల్లీ పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేయడం లేదని, అరెస్టు చేయడం లేదని విమర్శించారు. ఈ పోరాటం ఏ ఒక్క కూతురిది కాదని, దేశంలోని ప్రతి కూతురి పోరాటంగా మారిందని అన్నారు. రెజ్లర్ల ఆందోళనకు జాట్ మహాసభ రాజస్థాన్, సర్వ కర్మచారి సంఘ్ ఆల్ ఇండియా ఫెడరేషన్, నగర్ పాలికా సంఘ్ హర్యానా, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ (సిఐటియు), రాష్ట్రీయ లోక్ దల్ చురు రాజస్థాన్, పిఎస్‌ఎస్‌ఈ సైంటిఫిక్ ప్రెసిడెంట్ పంజాబ్, ఎఐజిఈఎఫ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఢిల్లీ, మోహిత్ శర్మ పశ్చిమ బెంగాల్, ఫార్మర్స్ ఆర్గనైజేషన్ కమిటీ, ఆల్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య, గుర్మీత్ సింగ్ ఖల్సా బ్లైండ్ పర్సన్ అసోసియేషన్, నాల్గవ రాష్ట్ర ఉద్యోగుల సమాఖ్య ఉత్తరప్రదేశ్, రైతు సంఘం, షహీద్ ఉధమ్ సింగ్ లైబ్రరీ కపుర్తలా పంజాబ్, గోపాల్ దత్ జోషి ప్రధాన్ చండీగఢ్ ఎఐఎస్జిఈఎఫ్, పిఎస్‌ఎస్‌ఎఫ్ ఆల్ ఇండియా, ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఎయిమ్స్, ఎఐయుటియుసి, ఎఐడి, ఎస్ యుసిఐ మిలిటరీ వెల్ఫేర్ అసోసియేషన్, విద్యార్థి యువజన్ సభ మౌ, ఉత్తరప్రదేశ్, ఆశా వర్కర్స్ అసోసియేషన్ ఢిల్లీ, యూత్ స్టూడెంట్ లీడర్, సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్ట్) మొదలైనవి సంఘాలు, పార్టీలు మద్దతు తెలిపారు.

ఎఐపిడబ్ల్యుఎఫ్ మాజీ ప్రధానకార్యదర్శి పి లాలాజీ బాబు కన్నుమూత

న్యూఢిల్లీ/తిరువనంతపురం : కేరళ కార్మికోద్యమ నేత, అఖిల భారత ఉద్యాన కార్మికుల సమాఖ్య (ఎఐపిడబ్ల్యుఎఫ్) మాజీ ప్రధానకార్యదర్శి పి లాలాజీ బాబు బుధవారం ఉదయం కన్నుమూశారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. లాలాజీ బాబు 1948లో చెంగన్నూరులో జన్మించారు. అత్యధిక కాలంలో కొల్లంలో జీవించిన ఆయన నాలుగు దశాబ్దాల సుదీర్ఘకాలం ఉద్యాన కార్మికుల హక్కుల కోసం పోరు సల్పారు. సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులుగానూ సేవలందించారు. దేశంలో అత్యయిక పరిస్థితి విధించినప్పుడు ఆరు నెలల పాటు జైలు జీవితం గడిపారు. రబ్బరు బోర్డు సభ్యునిగా, ఆయిల్ ఫాం ఇండియా లిమిటెడ్ బోర్డు సభ్యునిగా, పథనపురం తాలుకా వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు అధ్యక్షులుగా, సహకార బ్యాంకు అధ్యక్షులుగా, అనేక ఇతర ముఖ్యమైన సంస్థలకు వివిధ హోదాల్లో సేవలందించిన ఆయన నిత్యం కార్మికవర్గ ప్రయోజనాల పరిరక్షణ కోసం కృషి చేశారు.

2013లో త్రిపురలోని అగర్తలలో జరిగిన ఎఐపిడబ్ల్యుఎఫ్ మహాసభలో ఆయన ఫెడరేషన్ అఖిల భారత అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉద్యాన కార్మికోద్యమాల నిర్మాణంలో విశేష పాత్ర పోషించిన లాలాజీ బాబు తీవ్ర అనారోగ్య సమస్యల కారణంగా 2022 డిసెంబరులో డార్జిలింగ్‌లో జరిగిన ఎఐపిడబ్ల్యుఎఫ్ మహాసభలో బాధ్యతల నుంచి విరమణ పొందారు. అదే ఏడాది ఢిల్లీలో జరిగిన ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరై తిరిగివస్తుండగా గుండెపోటుకు గురై.. అప్పటి నుంచి కోలుకోలేదు. లాలాజీబాబు మృతి పట్ల సిఐటియు తీవ్ర సంతాపం ప్రకటించింది.

దొంగిలించిన ఇథియోపియన్ ప్రిన్స్ ఆభరణాలను తిరిగి ఇవ్వడానికి బకింగ్‌హోమ్ ప్యాలెస్ తిరస్కృతి

లండన్ : ఇథియోపియన్ యువరాజు ఆభరణాలు, అవశేషాలు తిరిగి ఇవ్వడానికి బకింగ్ హోమ్ ప్యాలెస్ తిరస్కరించింది. యువరాజు మృతదేహం అతని దేశానికి 6 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రిటన్‌లోని విండ్సర్ శశ్మాన వాటికలో ఖననం చేయడం ఇప్పటికీ అంతుచిక్కని రహస్యంగానే మిగిలిపోయింది. ఈ యువరాజు మృతదేహం అవశేషాలు, ఆభరణాలను ఆనాటి బ్రిటీష్ రాచరికపు వ్యవస్థ దొంగలించింది. వాటిని తిరిగి ఇవ్వడానికి ససేమిరా అంటోంది. ఈ ఘటనకు సంబంధించి ఒకసారి చరిత్రలోకి తొంగిచూస్తే ప్రిన్స్ డెజాచ్ అలెమాయేహు (1861-1879) అబిస్సినియా (ఇప్పుడు ఇథియోపియా అని పిలుస్తున్నారు) సింహాసనానికి వారసుడు. ఇతని తండ్రి చక్రవర్తి టెవోడ్రోస్ 2 1868లో ఇంగ్లండ్‌తో జరిగిన యుద్ధంలో మరణించాడు. దీంతో అలెమయేహును, అతని తల్లిని ఇంగ్లండ్‌కు బలవంతంగా తీసుకుని వచ్చారు. అయితే తల్లి మార్గమధ్యంలో మరణించింది. ఇంగ్లండ్‌కు తీసుకుని వచ్చిన అలెమాయెహును బ్రిటీష్ ఆర్మీ ఆఫీసర్ ట్రిస్టమ్ చార్లెస్ సాయర్ స్పీడి ఆధ్వర్యంలో ఉంచారు. అతన్ని ప్రముఖ పాఠశాలల్లో చదువుచెప్పారు. అతని జీవితం బ్రిటన్ రాజవంశస్థులతో గడిచినప్పటికీ అలెమాయేహు దయనీయమైన పరిస్థితులు ఎదుర్కొన్నట్లు చరిత్రకారుల కథనం. తీవ్రమైన జాత్యాహంకారాన్ని ఎదుర్కొన్నాడని, ఇథియోపియన్‌కు తిరిగి పంపించాలనే అతని అభ్యర్థనలను రాజ ప్రభుత్వం విస్మరించిందని విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం మృతదేహం అవశేషాలను తిరిగి ఇవ్వడానికి కూడా ఇంగ్లండ్ నిరాకరిస్తుంది.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంప్రదించాల్సిన చిరునామా: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిసులా బిజినెస్ పార్క్, గణపతురావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400 013, సంప్రదించాల్సి నం.(022)66069383.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్సుమెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క రూల్ 3తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టం") యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే, క్రింది సంతకందారు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారిగా, చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ తేదీ నాటి వివరణాత్మక డిమాండ్ నోటీసు జారీచేసి, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద, ఇందు దిగువ జాబితాలోని రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు(అందరు విడివిడిగా లేదా కలిసి "బాధ్యులుగా")/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం, సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా సదరు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు నోటీసుల కాపీలు రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జిమెంట్ ద్యూతో పంపబడినవి మరియు క్రింది సంతకందారు వద్ద అందుబాటులో ఉంటాయి. మరియు సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు అవసరమనుకొంటే దానిని క్రింది సంతకందారు నుండి ఏదేని పనిదినమున ఆఫీసు పనివేళల్లో స్వీకరించవచ్చును. పైదానితో సంబంధించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు బాధ్యులచేత నిర్వహించబడిన ఏవేని రుణ ఒప్పందాలు మరియు ఇతర పత్రాలు/వ్రాతలతో చదువబడుతూ, సదరు నోటీసుల తేదీ నుండి 60 రోజుల్లోగా టిసిహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించవలసిందిగా మరోసారి సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు ను కాలం (డి)లో దిగువ పేర్కొనబడిన సదరు తేదీల నుండి చెల్లించు వరకు దిగువ వివరించినట్లు తదుపరి వడ్డీతోపాటు వారి సదరు పేర్లకు ఎదురుగా ఇందు దిగువ గుర్తించిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణంను తిరిగి చెల్లించుటలో హామీగా, దిగువ సెక్యూర్డ్ అసెట్స్‌ను సదరు బాధ్యులుచేత టిసిహెచ్ఎఫ్ఎల్‌కు తాకట్టుపెట్టబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నం.	బాధ్యులు/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తాలు (రూ)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఏ తేది
4.	10516206	శ్రీ వేంకటేశ్వర్లు మోడి (రుణగ్రహీత) శ్రీమతి మోడి దుర్గ భవాణి, (సహ-రుణగ్రహీత)	06.05.2023 నాటికి రూ.11,94,511/- (రూపాయలు పదకొండు లక్షల తొంబై నాలుగు వేల ఐదు వందల పదకొండు మాత్రమే)	06.05.2023 & 06.05.2023
సెక్యూర్డ్ అసెట్స్/స్థిరాస్తులు/తాకట్టుపెట్టిన ఆస్తుల వివరణ: రిజిస్టర్డు సేల్ డీడ్ నం.5557/2018 ఆధారంగా శ్రీ మోడి వేంకటేశ్వర్లు పేరున ఉన్న బలుసుపాడి గ్రామం, పెదకురపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. వద్ద ప్లాట్ నం.16, డోర్ నం.144/బి2(పి)& 145/బి(పి), ఫేజ్-4, సాయి చందన యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ల్యాండ్ సరిహద్దులు: తూర్పు: ఇతరుల ప్రహరీ-30.0అ.లు, దక్షిణం: ప్లాట్ నం.15లో ఆస్తి, 54.0అ.లు, పడమర: 40-00 వెడల్పు రోడ్డు-30.0అ.లు, ఉత్తరం: ప్లాట్ నం.17లో ఆస్తి-54.0అ.లు, ఈ సరిహద్దుల్లో 180చ.గ.లు లేదా 150.48చ.మీ.ల ఖాళీ సైటు.				
6.	TCHHF080300 0100084771	శ్రీ మహ్మద్ అన్సారి (రుణగ్రహీత) మహ్మద్ జమీలా, (సహ-రుణగ్రహీత)	06.05.2023 నాటికి రూ.20,41,190/- (రూపాయలు ఇరువై లక్షల నలభై ఒక వేల నూటా తొంబై మాత్రమే)	06.05.2023 & 06.05.2023
సెక్యూర్డ్ అసెట్స్/స్థిరాస్తులు/తాకట్టుపెట్టిన ఆస్తుల వివరణ: రిజిస్టర్డు సేల్ డీడ్ నం.98/2004 ఆధారంగా మహ్మద్ అన్సారి పేరున ఉన్న గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్-రిజిస్ట్రీ, తెనాలి మండలం, కొలకలూరు గ్రామపంచాయతి ఏరియా, కొలకలూరు గ్రామం, అలి నగర్, బ్లాక్ నం.21 వద్దగల డోర్ నం.1161/7 లో 153.0చ.గ.ల విస్తీర్ణపు ల్యాండ్ యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు: మహమ్మద్ హబీబుల్లా ఆస్తి-22.0అ.లు, దక్షిణం: మహమ్మద్ యాసిన్ ఆస్తి-64.0అ.లు, పడమర: పంచాయత్ బజార్-21.0అ.లు, ఉత్తరం: మహ్మద్ సాదిఖ్ ఆస్తి-64.0అ.లు.				

పై పేర్కొన్న సదరు డిమాండ్ నోటీసుల తేదీలలో మరింత స్పష్టంగా చూపినట్లుగా సదరు తేదీ నుండి చెల్లించు తేదీ వరకు వెచ్చించిన ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో తదుపరి వడ్డీ, అదనపు వడ్డీ రేటుతో చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, ఒకవేళ సదరు బాధ్యులు పై చెప్పినట్లు టిసిహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించుటలో విఫలం చెందినట్లైతే, టిసిహెచ్ఎఫ్ఎల్ అనునది సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పూర్తి బాధ్యత పైననే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించబడు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్/స్థిరాస్తి(లు)పై చర్యలు తీసుకొంటుంది.

సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు, టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా పై చెప్పిన సెక్యూర్డ్ అసెట్స్‌ను/స్థిరాస్తులను బదిలీచేయుట నుండి సదరు చట్టం క్రింద నిషేధింపబడినారు. ఎవరైనా వ్యక్తి చట్టం లేదా దాని క్రింద రూపొందించిన నియమాల ను ఉల్లంఘించినట్లైతే చట్టం క్రింద జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

తేది: 25.05.2023
ప్రదేశం: ఆం.ప్ర. & తెలంగాణ

సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్-ఆర్‌ఏసి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ, ఆం.ప్ర-520002.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (3)తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే, మీ విజ్ఞప్తి మేరకు, దిగువ పేర్కొనబడిన వ్యక్తి(లు), బ్యాంకు పేరున వివిధ ఆస్తులను హామీగాచూపి ఆర్థిక సహాయం రూపేనా సమయానుసారం వివిధ రుణ సౌకర్యాల మంజూరును పొందియున్నారు. బ్యాంకు పేరున హామీగా టైటిల్ డీడ్స్‌ను డిపాజిట్ చేయుట రూపేనా మీచే తాకట్టుపెట్టిన ఆస్తి(లు) వివరాలు క్రింద పేర్కొనబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బాకీయున్న డెట్‌ను తిరిగి చెల్లించుటలో మీరు విఫలం చెందియున్నందున, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు **నాన్-పెర్ఫామింగ్ అసెట్స్**గా వర్గీకరించబడినవి. బ్యాంకుకు బాకీయున్న డెట్‌ను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రిజిస్టర్డు పోస్టు ద్వారా మీకు డిమాండ్ నోటీసులు పంపబడినవి, అది తపాలా శాఖచే వెనుదిరిగినవి, కావున ఈ నోటీసు జారీ చేయబడుతుంది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు & చిరునామా	పొందిన రుణంపై ఆస్తి చిరునామా	నోటీసు తేది	బాకీపడిన మొత్తం (క్లెయించేసినది) రూ.లలో
6	**1. శ్రీ చెమిటిగంటి కమల ప్రియ, తండ్రి వెంకట సత్యనారాయణ చెమిటిగంటి**, డి.నెం.23-2-13, భగత్ సింగ్ రోడ్, సత్యనారాయణ పురం, విజయవాడ -520011. మరియు: శ్రీ చెమిటిగంటి కమల ప్రియ తండ్రి వెంకట సత్యనారాయణ చెమిటిగంటి, ఎస్ వెంకట సత్యనారాయణ చెమిటిగంటి, నెం.34, న్యూపెరుంగళతూర్, చెన్నై -600063. అలాగే, శ్రీ చెమిటిగంటి కమల ప్రియ తండ్రి వెంకట సత్యనారాయణ చెమిటిగంటి, డో.నెం.11-4315, యెర్రబాలెం, అంబటి నగర్, మంగళగిరి గుంటూరు జిల్లా. మరియు: శ్రీ చెమిటిగంటి కమల ప్రియ, తండ్రి వెంకట సత్యనారాయణ చెమిటిగంటి, యాక్సెంచర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీరామ్ ప్రాపర్టీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, డోర్ నెం.16, జిఎస్టీ రోడ్, పెరుంగళతూర్, చెన్నై -600063. **2. శ్రీ చెమిటిగంటి వెంకట సత్యనారాయణ, తండ్రి వెంకట సత్యనారాయణ చల్లా** %ఐ.చీశీ%.23-2-13, భగత్ సింగ్ రోడ్, సత్యనారాయణ పురం, విజయవాడ - 520011.	గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ డివిజన్ మరియు మండలం, నవులూరు శివారు, యర్రబాలెం గ్రామపంచాయతీ, సర్వే నెం.780/1లోని 5.77 సెంట్లు వింజములె, డోర్ నెం.11-43-4, ప్లాట్ నెం.4 నార్తన్ సైడ్ ఆఫ్ 101.2చ.గ.ల ఆర్‌సిసి బిల్డింగ్ ఆస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: అందరికీ 20అ.వె.ఉమ్మడి రోడ్-17.0అ.లు, దక్షిణం: చెన్నంశెట్టి శ్రీకాంత్‌కకు విక్రయించిన ఆస్తి-55.0అ.లు, పడమర: ప్లాట్‌నం.3 యొక్క స్థలం-15.10 1/4, ఉత్తరం: ప్రభుత్వ స్థలం-55.6అ.లు.	27-04-2023 NPA Date: 03-02-2023	Loan No. PHR006900428585 POWER HOME Rs. 5,33,599/- as on 27-04-2023
7	**1. శ్రీ.కడియాల ప్రవీణ్ కృష్ణ,** తండ్రి లేట్ సంతోష్ కుమార్ కడియాల, డోర్ నం.10-2-6, వార్డు నెం.4, బ్లాక్ నెం.6, సాంబశివపేట, 2వ లైన్, ఉమెన్స్ కాలేజ్ రోడ్ఎదురుగా, కొత్తపేట గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **2. శ్రీమతి కడియాల లావణ్య,** భర్త కడియాల ప్రవీణ్ కృష్ణ, డోర్ నం.10-2-6, వార్డు నెం.4, బ్లాక్ నెం.6,సాంబశివపేట, 2వ లైన్, ఉమెన్స్ కాలేజ్ రోడ్ ఎదురుగా, కొత్తపేట గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. **3. శ్రీమతి. కడియాల విజయలక్ష్మి,** భర్త లేట్ సంతోష్ కుమార్ కడియాల, డోర్ నం.10-2-6, వార్డు నెం.4, బ్లాక్ నెం.6,సాంబశివపేట, 2వ లైన్, ఉమెన్స్ కాలేజ్ రోడ్ ఎదురుగా, కొత్తపేట గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522001	గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటి, సదాశివపేట్, 2వ లైన్, మున్సిపల్ వార్డునెం.4, బ్లాక్ నెం.6, టి.ఎస్.నెం.315 వద్దగల డోర్ నెం.10-2-6గల అసెస్‌మెంట్ నెం.14378-01 ఆదారంగా ఆర్‌సిసి బిల్డింగ్‌తో సైటు యొక్క ఎక 2.41812చ.అ.లపూర్తి విస్తీర్ణంలో 462చ.గ.ల మొత్తం ఆస్తి. సరిహద్దులు: తూర్పు: వ్రెల్‌పూడి వెంకట రత్నంకుచెందిన ఆస్తి, దక్షిణం: నిమ్మగడ్డ సీతరామయ్యకు చెందిన ఆస్తి, పడమర: సూర్యదేవర వెంకటక్రిష్ణయ్యకు చెందిన ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు.	13-04-2023 NPA Date: 08-02-2023	Loan No. LPR006905188854 LAP Rs. 5,30,67,512/- as on 08-02-2023
10	**1. శ్రీ చిగురుపాటి రంగారావు, తండ్రి చిగురుపాటి విశ్వనాథం,** డి.నెం.10-46, 3వ అంతస్తు, బ్లూ బెల్స్ పార్క్, పోరంకి సాలిపేట రోడ్, పెనమలూరు, విజయ డెయిరీ దగ్గర, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521137. మరియు: చిగురుపాటి విశ్వనాదం, డి.నెం.68, ఆరెగూడెం, నేలకొండపల్లి, ఖమ్మం, తెలంగాణ-507160. మరియు: శ్రీ చిగురుపాటి రంగారావు, తండ్రి చిగురుపాటి విశ్వనాదం, డి.నెం.101255సి, డి.నెం.101255సి, నే.నెం.101255సి, నాగవరప్పాడు, సుబ్బారా 1వ నం. ద్వారకా అపార్ట్‌మెంట్, గుడివాడ, ఆంధ్రప్రదేశ్ -521301. మరియు: శ్రీ చిగురుపాటి రంగారావు, తండ్రి చిగురుపాటి విశ్వనాదం, డి.నెం.5-455/5, ఫ్లాట్ నెం.501, ద్వారకా కృష్ణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, ఆర్.ఎస్.నెం.27, మంగళగిరి. జిల్లా, ఆంధ్రప్రదేశ్-2. **2. శ్రీమతి చిగురుపాటి జ్యోతి,** భర్త చిగురుపాటి రంగారావు, ఇ.నెం.10-46, 3వ అంతస్తు, బ్లూ బెల్స్ పార్క్, పోరంకి సాలిపేట రోడ్, పెనమలూరు, విజయ డెయిరీ దగ్గర, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521137. మరియు: శ్రీమతి చిరుపాటి జ్యోతి భర్త చిగురుపాటి రంగారావు, డోర్ నెం.10/196కె, రాజనేంద్ర నగర్, ఏలూరు రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ దగ్గర, గుడివాడ, ఆంధ్రప్రదేశ్ -521301. మరియు: చిగురుపాటి జ్యోతి, భర్త చిరుగుపాటి రంగారావు, డోర్ నెం.10/225సి, నాగవరప్పాడు, ఎదురుగా: కొలుసు సుబ్బారావువీధి, వార్డ్ నెం.10, ద్వారకా అపార్ట్‌మెంట్ దగ్గర, గుడివాడ, ఆంధ్రప్రదేశ్ -521301. మరియు: చిగురుపాటి జ్యోతి, భర్త చిగురుపాటి రంగారావు, డోర్ నెం.5-455/5, ఫ్లాట్ నెం.501, ద్వారకా కృష్ణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, ఆర్.ఎస్.నెం.227, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.	గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, మంగళగిరి రెవెన్యూ గ్రామం, మంగళగిరి మున్సిపల్ ఏరియాలోపు, డోర్ నెం.5-455/5, ఆర్.ఎస్‌నెం.227, ఫ్లాట్ నెం.501, 4వ అంతస్తు, ద్వారాకా క్రిష్ణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, వద్దగల 925చ.అ.ల ప్లింత్‌ఏరియా, 225చ.అ.ల ఉమ్మడి ఏరియా, 125చ.అ.ల పార్కింగ్ ఏరియా, 47.73చ.గ.ల విడదీయలేని స్థలభాగంతోకలిపి పూర్తి సైటు యొక్క 947.60చ.గ.లు లేదా 792.31మీ.లపలోపు దిగువ సరిహద్దులలోపు: **షెడ్యూలు -ఏ (పూర్తిసైట్ కొరకు):** తూర్పు: ఫుల్ గోస్పెల్ చర్చ్‌ఆఫ్ ఇండియా, మచిలీపట్నం ఆస్తి, దక్షిణం: మార్జిన్ హద్దు నుడి రోడ్ ఆత్మకూరు వైపు, పడమర: తోట నాగమ్మచే ఇతరులకు విక్రయించిన ఆస్తి, ఉత్తరం: ప్రగడ సరోజినిచే ఇతరులకు విక్రయించిన ఆస్తి, **షెడ్యూలు -ఏ (పూర్తి ఫ్లాట్ కొరకు):** తూర్పు: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఒపెన్ టు స్కై.	19-04-2023 NPA Date: 01-09-2022	Loan No. PHR006905445343 POWER HOME VANILLA BRE Rs. 37,89,278/- as on 17-04-2023

ఒకవేళ పై పేర్కొన్న వ్యక్తులైన మీరు, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు యొక్క నియమాలలో పైన పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీ& ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులతో మీరు పై పేర్కొన్న బాకీ మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినచో, SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సదరు చట్టం యొక్క ఇతర వర్తించు నియమాలు, అన్ని లేదా ఏదేని అధికారాలను బ్యాంకు వినియోగిస్తుంది. చట్టం యొక్క ఏదేని ఇతర నియమాల క్రింద అవసరమైనట్లు అట్టి ఇతర చర్యలు లేదా చట్టబద్ధ ప్రక్రియలు ప్రారంభించుటకు బ్యాంకు అధికారాలకు పక్షపాతం లేకుండా అ నోటీసు జారీచేయబడినది.

తేది: 25-05-2023, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

షేక్ ఆబిద్ , 7వ తరగతి,
షేక్ ఆర్షియా, 6వ తరగతి,
కష్ణవేణి టాలెంట్ స్కూలు,
ప్రకాశం జిల్లా,
ఒంగోలు.

మా ఊరికి ఎన్నెన్ని పేర్లో ...

హాయ్ నేస్తాలూ!

మా ఊరు యర్రగొండపాలెం. ఆ పేరుకు ఓ చరిత్ర ఉంది. అది ఈ మధ్య తెలుసుకున్నా. మీతో చెప్పాలనుకుంటున్నా. ప్రస్తుతం నియోజకవర్గ కేంద్రంగా ఉన్న ఎర్రగొండపాలెం పూర్వం దిగోపాలెం (దిగువపాలెం)గా పిలువబడింది. నల్లమల అటవీ ప్రాంతానికి సమీపంలో దిగువగా ఉన్నందున ఎర్రగొండపాలెం గ్రామాన్ని పూర్వం దిగువపాలెంగా పిలుచుకునే వారు. వాడుకలో ఈ గ్రామానికి మరో రెండు పేర్లు ఉన్నాయి. వాటిలో ఒకటి ఎర్రగొల్లపాలెం. మరొకటి దిగువపాలెం అని.

రాచరిక పాలనాకాలంలో నల్లమల అటవీ ప్రాంతం సమీప గ్రామాల్లో ఎర్రగొల్లలు ఎక్కువగా ఉండేవారు. వారి ఆధిపత్యం కొనసాగుతున్న కాలంలో ఎర్రగొల్లపాలెంగా పిలిచేవారు. కొండకు దిగువన ఉన్న ప్రాంతాన్ని దిగువపాలెంగా పిలిచేవారు. రానురానూ ఈ ప్రాంతం అంతా కలిసిపోయింది. ఎర్రగొండపాలెం గ్రామానికి ఎర్రకొండలపాలెంగా అని పిలుస్తున్నారు. ఈ గ్రామానికి చుట్టూ ఎర్రకొండలు ఉన్న కారణంగా ఎర్రగొండపాలెం అని పిలుస్తున్నారని మరికొంత మంది అంటున్నారు. ఇది ఫ్రెండ్స్ మా ఊరి కథ. మరీ మీరూ మీ వూరి విషయాలు చెప్పండి.

షేక్ సుఫియన్ , 9వ తరగతి, యర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా .

- నాగనందన్,
2వతరగతి,
మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల,
మర్తాడు మెయిన్,
గార్లదిన్న మండలం,
అనంతపురం.

నవ్వుకుందాం

ఓ స్టూడెంట్ తన క్లాస్ టీచర్‌కు ఫోన్ చేశాడు.

స్టూడెంట్ : టీచర్! ఈ రోజు మా అబ్బాయి స్కూలుకు రావడం లేదు. వాడికి బాగోలేదు.

టీచర్ : ఒకే. ఏం బాగోలేదు?

స్టూడెంట్ : స్కూల్లో బాగోలేదు అట.

టీచర్ : ఆ...!

- జ్ఞాన చందు,
ఎల్‌కెజి,
బాపట్ల జిల్లా.

బొమ్మరిల్లు

- తోటకూర సూర్య సాహితి,
9వ తరగతి,
లిటిల్ బడ్స్ స్కూలు,
కాకినాడ.

అమ్మ

అమ్మ నా అందమైన అమ్మ
నన్ను తొమ్మిది నెలలు నీ కడుపులో మోశావు
ఎంతో బాధను భరించావు
నన్ను ఎంతో జాగ్రత్తగా పెంచావు
అనురాగాలను పంచావు
అమ్మ ప్రేమ రుచి చూపించావు
నా బాధను నీ బాధగా చూసుకున్నావు
నా జీవితంలో ఆనందాన్ని నింపావు
నా తొలి గురువై నిలిచావు
నిన్ను ఎప్పుడు బాధపెట్టనమ్మా
ఐ లవ్ యూ అమ్మ...

- పి. శ్రీదీక్షిత
6వ తరగతి
ఎం. తిమ్మాపురం ఆదర్శ
పాఠశాల
మహానంది (మం),
నంద్యాల జిల్లా

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మీ కోసం

వెన్నపూసను ప్రతి రోజూ చెమటపొక్కులు మీద రాస్తే ఉపశమనం కలుగుతుంది.

జీవన సారథం

విమర్శలను వినయంగా స్వీకరించినప్పుడే విజయం సాధించగలం.

JEEVANA
జీవన the family

కాంట్రాక్టర్‌గా నిరూపించుకున్నా!

మహిళలు అన్ని విషయాల్లో ముందుంటున్నప్పటికీ కొన్ని పనుల్లో మగవాళ్లైతేనే సమర్థవంతంగా చేస్తారనే అభిప్రాయం చాలామందిలో ఉంది. అందులో కాంట్రాక్టర్‌గా రాణించడం అంటే కష్టంతో కూడింది. అయినా జిగ్మెట్ నార్జోమ్ తన వృత్తిలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడమే కాకుండా... తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకుంది. జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలోనే తొలి మహిళా కాంట్రాక్టర్‌గా గుర్తింపు పొందింది. తను ఈ మార్గాన్ని ఎంచుకోవడానికి గల కారణాలను తన మాటల్లోనే విందాం.

'నేను పుట్టాక మా అమ్మ నాన్నలు విడిపోయారు. దాంతో నా బాల్యం దుర్భరంగా గడిచింది. ఇరువురూ నా బాధ్యత తీసుకోలేదు. మా అమ్మమ్మ, తాతయ్యల దగ్గర పెరిగా. తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయత, సంరక్షణ లేకపోవడంతో బాల్యంలో జీవితం పట్ల ఏదో కొరతగా అనిపిస్తూ ఉండేది. కాని మా తాతయ్య వాళ్లు ఎప్పుడూ ఒక మాట చెబుతూ ఉంటారు. 'నీ జీవితాన్ని నువ్వే తీర్చిదిద్దుకోవాలి' అని. దాంతో ఒకరి మీద ఆధారపడకుండా అన్ని పనులూ స్వయంగా చేసుకోవడం అలవాటు పడ్డా. దాంతో మగవాళ్లు చేసే పనులు నేనూ చేసేదాన్ని. ఉన్నత లక్ష్యంతో జమ్మూ యూనివర్సిటీలో టూరిజంలో విద్యాభ్యాసం పూర్తి చేశా. ఎలా ముందుకెళ్లాలో చెప్పేవారు లేక ఓ ఎన్జీవోలో రెండేళ్లు పని చేశా. సమయం వృథా చేస్తున్నట్లు అనిపించింది. ఏదో ఒక వృత్తిలో స్థిరపడాలని, అందులో మగవాళ్లతో సమానంగా పనిచేయగలను అనిపించుకోవాలని తపన ఉండేది. తాతయ్య అందుకు ప్రోత్సహించారు.

కూలీలే నమ్మలేదు...

మూడేళ్ల క్రితం మూడు లక్షలు ఖర్చు పెట్టి కాంట్రాక్టర్‌గా బిజినెస్‌లో అడుగు పెట్టా. టెండర్లు వేయడం, ప్రాజెక్టులు దక్కించుకోవడం ఓ ఎత్తు .. అయితే మన చుట్టూ ఉన్న వారిచేత పనిచేయించడం మరో ఎత్తు. ఈ క్రమంలో పనిచేసే కూలీలతో మాట్లాలి, వారిచేత దగ్గరుండి పని చేయించాలి. వారు ఆ పనిలో నైపుణ్యం ఉన్నవారు కావడంతో నా మాట వినేవారు కాదు. నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చేవారు. పని చేయడంలోనూ అలసత్వం ప్రదర్శించేవారు. నా మాటను లెక్కచేసేవారు కాదు. నాకు ఈ ఫీల్డ్ పట్ల అవగాహన లేదన్నట్లుగా ప్రవర్తించేవారు. నా దగ్గర పని చేయడం కన్నా మగ కాంట్రాక్టర్ల దగ్గరకు పని చేసేందుకు ఎక్కువ ఆసక్తి కనబరిచేవారు. ఇలా నిరాశ పరిచే ఘటనలు మొదట్లో ప్రతిరోజూ ఎదురయ్యాయి. అయినా నేను వెనక్కి తగ్గలేదు.

నిదానంగా బిల్డింగ్ నిర్మాణాన్ని, మెటీరియల్స్ వివరాలను పూర్తిగా అధ్యయనం చేశా. పనిలో నాణ్యత చాలా ముఖ్యం. దీని ప్రాతిపదికనే కొత్త ప్రాజెక్టులు కూడా వస్తాయి. కూలీలతో పాటు నేనూ పనిచేసేదాన్ని. యంత్రాలూ నడిపా. నిదానంగా కార్మికుల్లో నా మీద విశ్వాసం కలిగింది.

క్రమంగా పరిస్థితులు మారాయి. ఎవరైతే 'ఈమె కాంట్రాక్టర్‌గా పనికిరాదు' అనుకున్నారో వారే నా దగ్గరకు పనిచేసేందుకు ముందుకు వచ్చారు. ఈ రెండేళ్లలో 10 ప్రాజెక్టులను పూర్తి చేశా. పని చేసిన ప్రాజెక్టులు చాలా వరకు లేహ్ నుంచి 34 కి.మీ దూరంలో ఉన్న మా ఊరు కరూ గ్రామ చుట్టుపక్కల ఉండేవి. సాగునీటి కాలువలు నిర్మించాను. పాతపడిన పాఠశాలలను పునర్నిర్మించా. కొత్త రోడ్లు వేశాను. అవి పూర్తి అయినప్పుడు పడిన కష్టం అంతా మర్చిపోతా. అప్పుడప్పుడు వాటి చూస్తున్నప్పుడల్లా చాలా సంతృప్తిగా అనిపిస్తోంది. ఇంకా మరిన్ని ప్రాజెక్టులు చేయాలన్న పట్టుదలా పెరుగుతోంది. ఇప్పుడు, నేను లడఖ్‌లో అత్యంత విజయవంతమైన కాంట్రాక్టర్లలో ఒకరిగా నిలబడ్డా. మగవాళ్లతో సమానంగా ప్రాజెక్టులు పూర్తి చేయగలనన్న పేరు తెచ్చుకున్నా. 28 ఏళ్ల వయస్సుకే ఈ పేరు తెచ్చుకోవడం మా తాతయ్యకు గర్వంగా ఉంది. భవిష్యత్తులో 'వాళ్ల కన్నా సమర్థవంతంగా చేయగలదు' అనే నమ్మకాన్ని సంపాదించాలనుకుంటున్నా.

పెరుగు ...ఆరోగ్యానికి మెరుగు

ఎండాకాలంలో తరుచుగా ఛాతిలో, కడుపులో మంటపుడుతూ ఉంటుంది. అప్పడు చాలామంది కూల్‌డ్రింక్స్ లేదా కూలింగ్ వాటర్ తాగుతారు. వీటికన్నా పెరుగుతో చేసిన లస్సీగానీ, పెరుగు గానీ తీసుకుంటే సమస్య తగ్గుతుంది. పెరుగులో శరీరానికి మేలు చేసే గుణాలు చాలా ఉన్నాయని ఆహార నిపుణులు చెబుతున్నారు.

- కొందరికి ఏ ఆహారం తీసుకున్నా కడుపులో మంట వస్తుంది. దీనికి కారణం జీర్ణాశయంలోని రసాలు గొంతులోకి రావటం వల్లే. ఇలాంటివారు రోజూ పరగడుపున ఒక కప్పు పెరుగు తింటే చాలా మంచిది. మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
- ప్రతిరోజూ పెరుగు తీసుకునే మహిళల్లో వెజైనల్ ఈస్ట్ ఇన్ఫెక్షన్లు వచ్చే చాన్స్ చాలా తక్కువని పరిశోధనలు చెబుతున్నాయి.
- పెరుగు శరీరంలో తేమ శాతం తగ్గిపోకుండా కాపాడుతుంది. అందుకే జీర్ణవ్యవస్థ పనితీరు బాగుంటుంది. పొట్టలో ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. హైబీపీ కూడా అదుపులోకి వస్తుంది.
- పని వల్ల బాగా ఒత్తిడికి గురైనవారు పెరుగు తీసుకుంటే అలసట తీరుతుంది. మంచి నిద్రలోకి వెళ్లి మెదడుపై ఒత్తిడి తగ్గిస్తుంది. అందుకే రోజూ పెరుగన్నం తినమని పెద్దలు అంటుంటారు.
- పెరుగులో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలకు, దంతాలకు మేలు చేస్తుంది. పెరుగులో ఫాస్ఫరస్ కూడా ఉంటుంది.



నటీమణులు కలిసికట్టుగా ఉండాలి : శృతిహాసన్

సినీ రంగంలో నటీనటులకు ఇచ్చే పారితోషికాల్లో వ్యత్యాసాల గురించి హీరోయిన్ శృతిహాసన్ ఓ ఇంటర్వ్యూల్లో మాట్లాడారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు వెళ్లిన ఆమె ఓ మీడియాతో ఈ విషయంపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. 'నిజాయితీగా చెప్పాలంటే ఇది అన్ని చోట్లా ఉంది. మనమంతా లింగ సమానత్వం గురించి ఎన్నో కలలు కన్నాం. మహిళల భద్రత, బాలికలకు విద్య, పరిశుభ్రత, మంచి ఆరోగ్యం ఇలాంటి ఎన్నో అంశాలు పరిష్కరించాల్సి ఉంది. వినోద రంగానికి సంబంధించినంత వరకు ఎన్నో విషయాల్లో మార్పు ఇప్పుడిప్పుడే మొదలైంది. నెమ్మదిగా ప్రారంభమైనప్పటికీ అది కచ్చితంగా కొనసాగుతుంది. నేను కూడా తక్కువ పారితోషికం తీసుకున్న సందర్భాలున్నాయి. కానీ నేనెప్పుడూ ఈ విషయంలో బాధపడలేదు. ఎందుకంటే నాకు కావలసినంత పని ఉంది. అందులోనే నాకు ఆనందం ఉంటుంది. ఇక రెమ్యూనరేషన్ విషయంలో నటీమణులంతా కలిసికట్టుగా ఉండాలి' అని చెప్పారు.

'టైగర్' టైటిల్ గ్లింప్స్

రవితేజ నటిస్తున్న చిత్రం టైగర్ నాగేశ్వరరావు. రవితేజ కెరీర్‌లోనే మొట్టమొదటి పాన్‌ఇండియా మూవీగా ఈ సినిమా తెరకెక్కుతుంది. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. స్టూవర్టుపురం గజదొంగ టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఐదు భాషల్లో ఐదుగురు స్టార్ హీరోలు విడుదల చేశారు. టైటిల్ ఫస్ట్ గ్లింప్స్‌కు వాయిస్ కూడా అందించారు. తెలుగులో వెంకటేష్.. తమిళ్‌కు కార్తీ, మలయాళంకు దుల్కర్ సల్మాన్, కన్నడకు శివ రాజ్ కుమార్, హిందీకి జాన్ అబ్రహం వాయిస్ అందించారు. వారి వాయిస్‌తో టైగర్ నాగేశ్వరరావును పరిచయం చేశారు. రవితేజ లుక్ అదరగొట్టింది. జీవీ ప్రకాష్ సంగీతం ఆకట్టుకునేలా ఉంది.

తిరుపతిలో ప్రీ రిలీజ్ ఈవెంట్

ఆదిపురుష్ విడుదలకు ఇంకా నాలుగు వారాలు కూడా లేదు. రామాయణ ఇతిహాసం నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్నాడు. గతేడాదే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వీఎఫ్ఎక్స్‌ను మెరుగు పరచడం కోసం విడుదల ఆలస్యం చేశారు. సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడటంతో మేకర్స్ అప్‌డేట్‌లు ప్రకటిస్తూ అంచనాలు క్రియేట్ చేస్తున్నారు. తాజాగా మేకర్స్ ఆదిపురుష్ ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 6న తిరుపతిలో జరుపనున్నట్లు వెల్లడించారు. తర్వాత బాలీవుడ్‌లో పెద్ద స్థాయిలో ప్రీ రిలీజ్ వేడుకను ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్‌కు జోడీగా కృతిసనన్ నటించింది. సైఫ్ అలీఖాన్ రావణాసురుడుగా కనిపించనున్నాడు.

తేజ, రానా కాంబోలో ...

'రానా నాయుడు' చిత్రంతో నిరాశపరిచిన టాలీవుడ్ హీరో దగ్గుబాటి రానా నుంచి కొత్త సినిమాను ఎదురు చూస్తున్నారు అభిమానులు. వారి కోసం ఓ శుభవార్త వినిపించాడు. హిట్ దర్శకుడు తేజతో కలిసి మరోసారి సినిమా చేయనుండడమే ఆ వార్త. వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'నేనే రాజు నేనే మంత్రి' సినిమా పెద్ద హిట్ అందుకొంది. ఇప్పుడు రెండో సినిమాని ప్రారంభించబోతున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మాత గోపినాథ్ ఆచంట చేపట్టనున్నారు. ఈ చిత్రంలో మలయాళ స్టార్ నటుడు కూడా కనిపించనున్నారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

27న ఓటీటీలో 'భూ'

తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన హార్రర్ జానర్ చిత్రం 'భూ'. ఇది నేరుగా ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. విజయ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా రెండేళ్ల క్రితమే షూటింగ్ పూర్తి చేసుకుంది. పలు కారణాల వల్ల విడుదల ఆలస్యమవుతూ వచ్చింది. విశ్వక్ సేన్ కీలక పాత్రలో నటించిన ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఓ అపార్టుమెంట్‌లో ఉండే ఐదుగురు స్నేహితులు దెయ్యాల కథను చదువుతుంటారు. ఆ తర్వాత వాళ్లందరికీ ఎదురయ్యే పరిమాణాలు ఏంటి అనేది టీజర్‌లో చూపించారు. రకుల్ ప్రీత్ సింగ్, నివేథా పేతురాజ్, మేఘా ఆకాశ్, మంజిమా మోహన్, విమలా రామన్ ఈ చిత్రంలో నటించారు. జియో సినిమాలో ఈ మూవీ మే 27నుంచి స్ట్రీమింగ్ కానుంది.

ముంబయి ముందుకు.. లక్నో ఇంటికి..

చెన్నై : ఐపిఎల్ 16లో భాగంగా బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై ముంబయి ఇండియన్స్ 81 పరుగులుతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో రేపు జరిగే క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో ముంబయి జట్టు తలపడనుంది. ఈ క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది.

బుధవారం మ్యాచ్‌లో ముంబయి విధించిన 183 పరుగుల చేధనలో లక్నో జట్టు చతికిల పడింది. పూర్తి ఓవర్లు కూడా ఆడలేకపోయింది. కేవలం 16.3 ఓవర్లలో 101 పరుగులకే ఆలౌటయింది. లక్నో జట్టులో మార్కస్ స్టోయిన్స్ 40 పరుగులతో రాణించాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ నిరాశ పర్చారు. ముంబయి బౌలర్ అకాష్ మధ్వాల్ 3.3 ఓవర్లలో కేవలం ఐదు పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు సాధించాడు. బుధవారం మ్యాచ్‌లో ముందుగా టాస్ గెలిచిన ముంబయి బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. కమెరాన్ గ్రీన్ 41 పరుగులు చేయగా, సూర్య కుమార్ యాదవ్ 33 పరుగులు సాధించాడు. ఐదు పరుగులకు ఐదు వికెట్లు సాధించిన మధ్వాల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

ఆకాష్ మధ్వాల్ (ఐదు పరుగులకు ఐదు వికెట్లు)

ఒక్కో డాట్ బాల్‌కు 500 మొక్కలు : బిసిసిఐ



ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్-16లో భాగంగా బీసీసీఐ వినూత్న కార్యక్రమానికి శ్రీకరం చుట్టింది. 2023 ప్లే ఆఫ్స్ మ్యాచుల్లో నమోదయ్యే ఒక్కో డాట్ బాల్‌కు 500ల మొక్కల చొప్పున నాటాలని బీసీసీఐ నిర్ణయించుకున్నట్టు సమాచారం. మంగళవారం గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన క్వాలిఫయర్-1 మ్యాచ్ ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఎలిమినేటర్, క్వాలిఫయర్-2, ఫైనల్ మ్యాచుల్లోనూ నమోదయ్యే డాట్ బాల్స్ లెక్కల ప్రకారం బీసీసీఐ మొక్కలు నాటనుంది. పర్యావరణ పరిరక్షణను బీసీసీఐ తీసుకున్న నిర్ణయం పట్ల నెటిజన్లు హర్షం వ్యక్తంచేస్తున్నారు. మంగళవారం గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టీం.. 34 డాట్ బాల్స్, చెన్నై 38 డాట్ బాల్స్ వేశారు. ఈ లెక్కల ప్రకారం బీసీసీఐ 36 వేల మొక్కలు నాటనుంది. బుధవారం జరిగే లక్నో సూపర్ జెయింట్స్, ముంబయి మధ్య జరిగే ఎలిమినేటర్ మ్యాచ్, శుక్రవారం జరిగే క్వాలిఫయర్-2, ఆదివారం జరిగే ఫైనల్లో వేసే డాట్ బాల్స్‌నూ బీసీసీఐ పరిగణనలోకి తీసుకోనుంది.

విండీస్ క్రికెటర్ డెవాన్ థామస్‌పై ఐసీసీ సస్పెన్షన్ వేటు

న్యూఢిల్లీ : శ్రీలంక ప్రీమియిర్ లీగ్ 2021లో ఫిక్సింగ్ పాల్పడ్డాడన్న అభియోగాల నేపథ్యంలో వెస్టిండీస్ వికెట్‌కీపర్, బ్యాటర్ డెవాన్ థామస్‌పై ఐసీసీ సస్పెన్షన్ వేటు వేసింది. థామస్‌పై సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని.. శ్రీలంక క్రికెట్, ఎమిరేట్స్ క్రికెట్ బోర్డ్, కరీబియన్ ప్రీమియర్ లీగ్ యొక్క అవినీతి నిరోధక కోడ్‌ల ప్రకారం అతనిపై ఏడు అభియోగాలు మోపినట్టు వెల్లడించింది. వీటిపై విచారణకు ఏమాత్రం సహకరించడం లేదని తెలిపింది. డెవాన్ థామస్ గతేడాదే టెస్ట్ అరంగేట్రం చేశాడు. అతను విండీస్ తరపున ఒక టెస్ట్, 21 వన్డేలు, 12 టీ20లు ఆడాడు. ఇందులో మొత్తంగా 320 పరుగులు, 36 క్యాచ్‌లు, 4 రనౌట్లు, 8 స్టంపింగ్‌లు చేశాడు. టెస్టుల్లో, వన్డేల్లో బౌలింగ్ సైతం చేసిన థామస్.. ఫార్మాట్‌కు 2 చొప్పున 4 వికెట్లు పడగొట్టాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68